జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో

పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500

కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600

Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 69 విశాఖపట్నం | మంగళవారం 31 అక్టోబరు 2023 | 8 పేజీలు | వెల: 5.00



## కవచ్ లాంటి భద్రత ఉన్నా...

# భయపెడుతున్న రైలు ప్రమాదాలు..!

## ఒడిషా ఘటన మరువకముందే.. విజయనగరం..

విజయనగరం: మనం కొన్న రైలు టిక్కెట్ వెనక్కి తిప్పి చూస్తే.. మీ భద్రతే మా లక్ష్యం.. విషింగ్ యూ సేఫ్ అండ్ హ్యాపీ జర్నీ అని రాసుంటుంది. రైల్వేశాఖ మనకిస్తున్న భరోసా అది. కానీ.. అదంతా డొల్ల. రైలు ప్రయాణానికి ఉపక్రమించే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాల్సి వస్తోంది. ఇప్పుడు జరుగుతున్న వరుస రైలు ప్రమాదాలు.. ప్రయాణీకుల భద్రతను మళ్లీమళ్లీ ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇదే ఏడాది జూన్ 2న ఒడిషాలోని బాలాసోర్ జిల్లాలో మూడు రైళ్లు ఢీకొట్టిన ఘటన.. 296 మందిని బలితీసుకుని, 1200 మందిని ఆస్పత్రిపాలు చేసిన నాటి విషాదం ఇంకా మన కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. దాన్నుంచి మన రైల్వే వ్యవస్థ గుణపాఠం నేర్చుకుంటూనే ఉంది. అంతలోనే.. ఇదిగో ఆదివారం అక్టోబర్ 29 రాత్రి 8 గంటల సమయం.. విజయనగరం జిల్లాలో అటువంటిదే మరో ఘోరం. ఇక్కడ కూడా మూడు రైళ్లు ఢీకొన్నాయి. ఒకదానిమీదొకటి ఎక్కి.. బోగీల్ని నుజ్జునుజ్జు చేసేశాయి. నిండుప్రాణాల్ని తీసుకెళ్లాయి. మూడు రైళ్లు- ఒక ఘోరం. కారణం కూడా ఒక్కటేనా..? అనేది చర్చనీయాంశంగా మారింది. విజయనగరం జిల్లా కంటకాపల్లి దగ్గర నిన్న రాత్రి జరిగిన ఘోర ప్రమాదం మరోసారి రైలు ప్రయాణీకుల గుండెల్లో దడ పుట్టించింది. ఒకే ట్రాక్‌పై ముందున్న రైలును వెనకనుంచి మరో రైలు ఢీకొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. పక్క ట్రాక్‌పై వస్తున్న గూడ్స్ రైలుపై బోగీలు ఎగిరిపడ్డాయి. అదొక భయానక దృశ్యం. మొత్తం 13 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో లోకోపైలట్ రావు, ట్రైన్ గార్డ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. మరో 100 మందికి పైగా ప్రయాణికులకు గాయాలైతే వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

అసలెలా జరిగిందీ ఘోరం..

కొత్తవలస సమీపంలో భీమాలి దగ్గర విశాఖ-పలాస ప్యాసింజర్ సిగ్నల్ లేకపోవడంతో నెమ్మదిగా కదులుతోంది. వెనుక నుంచి వస్తున్న విశాఖ-రాయగడ రైలు వేగంగా వచ్చి ఢీకొట్టింది. పలాస ప్యాసింజర్ చివర్లో ఉన్న గార్డు బోగీ ఎగిరి దూరంగా పడింది. దానికి అనుకున్న రెండు బోగీలు పక్కకు ఒరిగి అవతలి ట్రాక్‌పై వెళ్తున్న గూడ్స్ రైలుపై పడ్డాయి. ఇటు.. పలాస ప్యాసింజర్‌ను ఢీకొట్టిన రాయగడ ప్యాసింజర్ ఇంజన్ పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదంలో 7 బోగీలు నుజ్జునుజ్జు అయ్యాయి. బోగీలను తొలగించేందుకు విశాఖ నుంచి బాహుబలి క్రేన్‌ను తీసుకొచ్చారు. నిన్న రాత్రి నుంచి 7 సహాయ బృందాలు నిరంతరాయంగా శ్రమిస్తున్నాయి. బోగీల తరలింపు, ట్రాక్ పునరుద్ధరణ యుద్ధప్రాతిపదికన జరిగింది. NDRF, SDRF, RPF సిబ్బంది రిలీఫ్ ఆపరేషన్స్‌లో పాల్గొన్నారు. మధ్యాహ్నం తర్వాత డౌన్ ట్రాక్‌పై ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. విజయనగరం రైలు ప్రమాదంపై ప్రధాని మోదీ ఆరా తీశారు. అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించారు. మానవతప్పిదమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారణకొచ్చారు. విశాఖ-రాయగడ ప్యాసింజర్ లోకోపైలట్ రైలు సిగ్నల్‌ను ఓవర్‌షూట్ చేసినట్టు అనుమానం డెడ్‌స్లోగా వెళ్లాలన్న సిగ్నల్‌ను గమనించని లోకోపైలట్ వేగంగా వెళ్లడం వల్లే ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఇంటర్ లాకింగ్ సిస్టమ్ వైఫల్యం లేదని కూడా చెబుతున్నారు. ఇదిలా ఉంటే కంటకపల్లి దగ్గర ఆదివారం ఉదయం నుంచి సిగ్నలింగ్ సమస్య ఉంది. గతంలో కూడా చాలాసార్లు సిగ్నల్స్ ఫెయిల్ ఐంది. సరిచేయడం ఆలస్యం కావడం వల్లే రాయగడ ప్యాసింజర్‌కు సిగ్నల్ ఇవ్వలేకపోయి కూడా ఉండొచ్చని కూడా అనుమానిస్తున్నారు. ఒక రైలు ఒక స్టేషన్ నుంచి వెళ్లి తర్వాతి స్టేషన్ దాటేవరకు వెనక వచ్చే రైలుకు సిగ్నల్ ఇవ్వరు. కానీ.. భీమాలి దగ్గర పలాస ప్యాసింజర్ ఆగిపోయినా.. రాయగడ ప్యాసింజర్ కంటకపల్లి స్టేషన్ దగ్గర ఆగకుండా దూసుకెళ్లింది. ఇదెలా జరిగింది అనే కోణంలోనే అసలు దర్యాప్తు జరగనుంది. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపమా, లేక సిగ్నల్ ఇచ్చినా లోకో పైలట్ నిర్లక్ష్యం చేసి ముందుకెళ్లారా అనేది లోతైన విచారణ తర్వాతే తేలేది.

కవచ్ ఉన్నా.. ప్రమాదాలు..?

అసలు కవచ్ లాంటి సూపర్‌టెక్నాలజీ ఉన్నా ప్రమాదాలు ఎందుకు రిపీటెడ్‌గా జరుగుతున్నాయి. రైల్వే శాఖ భద్రతకు ప్రాధాన్యం పెంచాల్సి ఉందా, సేఫ్టీ సెక్షన్‌లో రిక్రూట్‌మెంట్ చేపట్టాల్సి ఉందా లోకో పైలట్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందా నిపుణులు ఏమంటున్నారు..?

## విజయనగరం ప్రమాద బాధితులకు

# జగన్ పరామర్శ



గుంటూరు: కంటాకపల్లి రైలు ప్రమాద బాధితుల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరామర్శించారు. తొలుత విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రి బయట ప్రమాదానికి సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన చిత్రాలను ఆయన పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఆపై చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని పరామర్శించారు. షెడ్యూల్ ప్రకారం ముందుగా ఘటనా స్థలాన్ని పరిశీలించాలని అనుకున్నప్పటికీ.. రైల్వే అధికారుల విజ్ఞప్తితో నేరుగా బాధితుల్ని పరామర్శించారు. ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా ప్రమాదానికి గురైన బోగీల్ని తొలగిస్తున్న అధికారులు. ఈ క్రమంలో సీఎం పర్యటనతో పనులు ఆలస్యం కావొచ్చని అధికారులు తెలిపారు. దీంతో ఆయన నేరుగా బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్లారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకుని.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో పోలీస్ శిక్షణ కళాశాల మైదానంలో వున్న హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఆపై విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితుల్ని పరామర్శించారు. విజయనగరం జిల్లాలో కంటాకపల్లి వద్ద ఆదివారం ఘోర రైలు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఘటనలో 13 మంది మఅతి చెందగా.. 50 మంది క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య, పోలీసు, రెవిన్యూ సహా ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులకు సత్వర వైద్య సేవలు అందేలా చూడాలని జారీచేశారు. ఘటన సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు. అలాగే సీఎం జగన్ సూచనతో మంత్రి బత్స ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యల్ని పర్యవేక్షిం చారు.

## స్థిరమైన ప్రభుత్వంతోనే దేశంలో శీఘ్ర అభివృద్ధి: మోదీ



మెహసానా: దేశం శీఘ్ర అభివృద్ధి దిశగా దూసుకుపోతుండటం, ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు అందుకోవడానికి ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే కారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రూ. 5.950 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని సోమవారంనాడు శంకుస్థాపన చేశారు. అనంతరం మెహసానా జిల్లా ఖేరాలులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, గుజరాత్‌లో చిరకాలంగా అధికారంలో ఉన్న సుస్థిర ప్రభుత్వం వల్లే ఒక నిర్ణయం వెంబడి మరో నిర్ణయం తీసుకోవడం, తద్వారా రాష్ట్రానికి ఎంతో లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.

మాట ఇస్తే నెరవేరుస్తా...

ఒకసారి మాట ఇస్తే దానిని తప్పనిసరిగా తాను నెరవేరుస్తానని ప్రధాని చెబుతూ..."మీరు ప్రధానిగా కంటే నరేంద్రభాయ్‌గానే నన్ను ఎక్కువ ఆదరిస్తుంటారు. మీ నరేంద్రభాయ్ ఒకసారి ప్రతిజ్ఞ చేస్తే తప్పకుండా నెరవేరుస్తాడనే విషయం మీ అందరికీ తెలుసు'' అని ప్రధాని అన్నారు. కాగా, దీనికి ముందు బనస్కాంత జిల్లాలోని అంబా ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు చేశారు.

## నవంబర్ 1 నుంచి మలివిడత 'నిజం గెలవాలి' కార్యక్రమం పున: ప్రారంభం



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' కార్యక్రమం మలివిడత నవరంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. మూడు రోజుల పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భువనేశ్వరి పర్యటించనున్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై ఆవేదనతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు. విజయనగరం ప్రభుత్వాస్పత్రిలో రేపు రైలు ప్రమాద బాధితులను భువనేశ్వరి పరామర్శించనున్నారు.

## టీడీపీ, జనసేన జిల్లాస్థాయి సమన్వయ సమావేశాలతో.. జరగబోయేదేంటి..?

వివరాలు 2లో..

## చంద్రబాబుపై మరో కేసు నమోదు



విజయవాడ : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై ఏపీ సీఐడీ మరో కేసు నమోదు చేసింది. మద్యం కంపెనీలకు అక్రమంగా అనుమతులు ఇచ్చారన్న.. ఆరోపణలతో సీఐడీ అధికారులు చంద్రబాబుపై కేసు నమోదు చేశారు. పీసీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చంద్రబాబును ఎ3గా సీఐడీ కేసులో చేర్చింది. విజయవాడ ఏసీబీ కోర్టులో CID పిటిషన్ దాఖలు చేసింది. CID పిటిషన్‌ను ఏసీబీ కోర్టు అనుమతించింది.

## వైసీపీ స్టిక్కర్ ప్రభుత్వంగా పని చేస్తోంది

విజయవాడ: ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి జగన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. స్టిక్కర్ ప్రభుత్వంగా వైసీపీ పని చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగునీటి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దుర్భిక్షంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల పనులు జరగడం లేదని, రాష్ట్రంలో రైతుల ఆత్మ హత్యలు పెరిగాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని పురంధేశ్వరి ఆరోపించారు. మేనిఫేస్టో లో చెప్పిన విధంగా శీతల గిడ్డంగులు ఏవని ప్రశ్నించారు. ధరల స్థిరీకరణ నిధి ఏమైందని.. దీనికి ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు ఎన్ని ప్రాజెక్టులు కట్టారు?.. అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ఏం చేసిందని నిలదీశారు. జేబులు నింపుకోవడం.. మొక్కుబడి పనులు చేయడం.. మద్యం, మైనింగ్‌ల పేరుతో కోట్ల రూపాయల దోపిడీ జరుగుతోందని, ఈ అంశాలన్నీ ప్రజల్లోకి తీసుకువెళతామని పురంధేశ్వరి స్పష్టం చేశారు.

## రాజకీయ పొత్తులను నియంత్రించే అధికారం మాకు లేదు: కేంద్ర ఎన్నికల సంఘం




న్యూఢిల్లీ: రాజకీయ పొత్తులను నియంత్రించడానికి తమకు ఎలాంటి చట్టపరమైన అధికారం లేదని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. విపక్ష పార్టీల కూటమికి 'ఇండియా' అని పేరు పెట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈసీ తన అభిప్రాయాన్ని వెల్లడించింది. 'ఇండియా' చట్టబద్ధతపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదని స్పష్టం చేసింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఉమ్మడిగా ఎదుర్కొనే వ్యూహంతో 26 ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. రాజకీయ కూటమికి ఇండియా అని పేరు పెట్టుకోవడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు దేశం పేరును ఉపయోగించుకుంటున్నాయని పిటిషనర్ ఆరోపించారు. ఇండియా పేరును వినియోగించకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు.. స్పందన తెలియజేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈసీ సోమవారం ఢిల్లీ హైకోర్టుకు తన స్పందన తెలియజేసింది. 'ఎన్నికలను నిర్వహించే, రాజకీయ పార్టీలను రిజిస్టర్ చేసుకునే అధికారం మాత్రమే ఈసీకి ఉంది. రాజకీయ పొత్తులను ప్రజాప్రాతినిధ్య చట్టం కింద నియంత్రించలేం. రాజకీయ కూటములను చట్టపరమైన సంస్థలుగా పరిగణించలేం. కాబట్టి వాటి పనితీరును నియంత్రించేందుకు చట్టబద్ధమైన నిబంధన ఏదీ లేదు' ఈసీ పేర్కొంది.

## టీడీపీ, జనసేన జిల్లాస్థాయి సమన్వయ సమావేశాలతో..

# జరగబోయేదేంటి..?

**నేటి నుంచి టీడీపీ-జనసేన జిల్లా స్థాయి సమన్వయ సమావేశాలు**
**ఈ భేటీలకు నాయకత్వం వహించేది టీడీపీనా లేక జనసేననా..?**
**అధినేతలు కలిశారు సరే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కలుస్తారా..?**
**1 నుంచి ఇంటింటి ప్రచారం.. సీఎం అభ్యర్థిపై క్లారిటీ ఇస్తారా..?**
**సీట్ల పంపకాల కోసం ఇప్పటి నుంచే చర్చ.. పొత్తుకు దూరంగా బీజేపీ**
**మరోవైపు.. సామాజిక విప్లవంతో ప్రజల్లోకి వెళ్లిన అధికార వైసీపీ**

అమరావతి: రాష్ట్రంలో టీడీపీ, జనసేన పొత్తు తర్వాత ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ రాజమహేంద్రవరంలో తొలి సమావేశం నిర్వహించి ఉమ్మడి మ్యానిఫెస్టోపై క్లారిటీ ఇచ్చింది. టీడీపీ సూపర్ సిక్స్ కు జతగా జనసేన నుంచి 4 అంశాలను జోడించి మొత్తం 10 హామీలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించాయి. దీంతో నవంబర్ 1న ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 29, 30, 31 తేదీల్లో టీడీపీ-జనసేన జిల్లా స్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నారు. అయితే ఇక్కడే ఇరుపార్టీలకు పెద్ద చిక్కు వచ్చి పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

రేపటి నుంచి జరిగే టీడీపీ, జనసేన జిల్లా స్థాయి సమన్వయ భేటీలు సామరస్యంగా జరుగుతాయా? లేక ఇరు పార్టీల కేడర్ రచ్చకెక్కే వేదికల్లా మారుతాయా అన్న చర్చ టీడీపీ, జనసేన వర్గాల్లో బలంగా జరుగుతోంది. ఎందుకంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకున్నారు ఓకే కానీ దీనిపై రెండు పార్టీల శ్రేణుల్లో ఎలాంటి రెస్పాన్స్ ఉందనే విషయంపై ఇప్పటివరకు ఎవరూ ఆలోచన చేయలేదన్నది రాజకీయ మేధావుల మాట. అంతేకాదు టీడీపీ, జనసేన వర్గాలు ఎవరికివారే తమ నాయకుడే ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అసలు చంద్రబాబు, పవన్ ఇరువురిలో సీఎం అభ్యర్థి ఎవరు..? ప్రజలు అడిగితే ఏం సమాధానం చెప్పాలనే దానిపై తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు అయోమయంలో పడిపోయారు.

మరోవైపు..పార్టీ సమావేశాల్లో కాబోయే ముఖ్యమంత్రి అయ్యేందుకు నేను సిద్ధమని పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చేస్తున్నారు. ఒకవేళ అదే జరిగితే చంద్రబాబు, లోకేష్ పరిస్థితి ఏంటి? దీనిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అంగీకరిస్తారా? తన రాజకీయ తెలివితేటలను ఉపయోగించి పవన్ ను సైడ్ చేసి చంద్రబాబు లైన్ లోకి వస్తే జనసైనికులు ఉపేక్షిస్తారా? అన్నది అసలు పాయింట్. ఇప్పటి నుంచే టీడీపీ, జనసేన మధ్య సీట్ల పంపకాల్లో తేడాలు వచ్చేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇటువైపు కొత్తగా పొడిచిన పొత్తుకు బీజేపీ దూరంగా ఉంటూనే టీడీపీ, జనసేన రాజకీయాలను నిశితంగా పరిశీలిస్తోంది.

మరోవైపు.. సామాజిక విప్లవం పేరుతో 'సామాజిక సాధికార' బస్సుల యాత్రలతో అధికార వైసీపీ ఇప్పటికే ప్రజల్లోకి దూసుకువెళ్తోంది. ఒకేసారి ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో జరుగుతున్న వైసీపీ బస్సు యాత్రలకు ప్రజలు అడగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారని ఆ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. మరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడును టీడీపీ, జనసేన కలిసి ఏ విధంగా ఎదుర్కొంటాయో వేచి చూడాలి.

## నిషేధిత నత్తలను పెంచుతున్న శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

మచిలీపట్నం అక్టోబర్ 30 ప్రజాపాలన: ఉయ్యూరు కాటూరు రోడ్లో ఉన్న శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల నిషేధిత నతలను పెంచుతున్న విషయం తెలిసింది చదువు నేర్పించే పేరుతో గుర్తింపు తెచ్చుకున్న శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల ఆవరణంలో నిషేధిత నత్తలను పెంచడం పలు అనుమానాలకు భావిస్తుంది ఇటువంటి నతను పెంచడం వలన పర్యావరణం వరి పంటలకు దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు నిర్ధారించారు అయినా యాజమాన్యం అయినా కానీ యాజమాన్యం వాటిని పెంచడం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించటమే కావున తక్షణమే ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాల్సిందిగా కోరుచున్నాము దీనితోపాటు వివిధ మార్గద్రవ్యాలను వ్యాపారం వ్యాపారంగా జరుగుతుందని అనుమానాలు ఉన్నాయి ఈ కోణంలో కూడా విచారణ చేయవలసిందిగా కోరుచున్నాము దీంతోపాటు జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఇటువంటి తనిఖీలు నిర్వహించాలని నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయవలసిందిగా కోరుచున్నాము అధికారులు పర్యవేక్షణ సక్రమంగా లేని కారణంగా ఇటువంటి జరుగుతున్నాయి కావున విద్యాశాఖ అధికారులు తూతూ మంత్రంగా కాకుండా పటిష్టంగా కృష్ణా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కృష్ణాజిల్లా కమిటీగా కోరుచున్నాము ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జెసి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం జిల్లా ఉపాధ్యక్షులు కీర్తి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ రాజేష్ జిల్లా కమిటీ సభ్యులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కోరాడ, పద్మనాభం. క్యాన్సర్ పై ప్రజా అవగాహన ర్యాలీ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 30: రొమ్ము క్యాన్సర్ మాసాన్ని పురస్కరించుకుని విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం కోరాడ గ్రామంలో క్రిస్టియన్ వెల్ఫేర్ క్లబ్ మరియు కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై ప్రజా అవగాహన ర్యాలీ జరిగింది. కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జంగం జోషి, విజయనగరం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గెద్దా చిరంజీవి ర్యాలీని నిర్వహించారు. అనంతరం బ్రిందా హాస్పటల్ వారి సహకారంతో,పవర్ ప్రజెంటేషన్ ద్వారా వ్యాధి సంభవించకుండా, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధితో ఉన్నవారి విజువల్స్ ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. రొమ్ము పై గడ్డలు,అధిక రుతుశ్రవం, బహిష్టులు ఆగిన తర్వాత మళ్లీ మళ్లీ రుతుస్రావం జరిగితే తప్పకుండా డాక్టర్ వద్ద తనిఖీ చేయించుకోవాలని సంబంధిత పరీక్షలు ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని, వైద్యుల సంఘం అధ్యక్షుడు చిరంజీవి తెలిపారు. క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామాలలో సాయంకాల సమయంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జంగం జోషి తెలిపారు. క్యాన్సర్ సంభవించినటువంటి వ్యక్తులకు కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం కార్యదర్శి శ్రీనివాసరావు,సిడబ్ల్యుసి అధ్యక్షులు కొదా పద్మ కుమార్, కార్యదర్శి ఎస్ వి పి డి ప్రభాకర్, కోశాధికారి అబ్రహం, మండల మైనారిటీ కో ఆప్షన్ నెంబర్ దున్న అబ్రహం మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



ప్రజాపాలన ప్రతినిధి బ్రహ్మం గారి మఠం: కడప జిల్లా బ్రహ్మంగారిమఠం శ్రీ వేమారెడ్డి అన్నదాన సత్రం నందు సోమవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బ్రహ్మంగారి మఠం మండల ఎంపీ వీరనారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురామి రెడ్డి మాట్లాడుతూ, 2024 లో రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చె దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మండల నాయకులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు దస్తగిరి, మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రాజా నాయుడు, ఎంపీటీసీలు,సర్పంచులు, మండల నాయకులు, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జర మా మీద జాలి చూపించండయ్యా

**అధికారులను వేడుకుంటున్న మహిళలు!**



మచిలీపట్నం అక్టోబర్ 30 ప్రజాపాలన:మచిలీపట్నం సోమవారం ఆర్టీసీ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో ఆగిపోయిన 13 మంది అభ్యర్థుల కారుణ్య నియామకాలు చేపట్టాలని స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు సంస్థ ఉద్యోగం చేసి మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకంతో ఉద్యోగాలు ఇచ్చారు. రాష్ట్రం లో మొత్తం 890 మందికి కారుణ్య నియమాలలో వివిధ కారణాల వల్ల ఉమ్మడి కృష్ణా జిల్లాలో 13 మందిని ఉద్యోగం ఇవ్వలేదు. ఉద్యోగం ఇవ్వని వారిని కృష్ణా జిల్లా కలెక్టర్ పూల్ కు ఆర్టీసీ యాజమాన్యం అభ్యర్థుల జాబితాను పంపి చేతులుదులిపేసుకున్నారు. కారుణ్య నియమకాలలో విస్మరించిన వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. జీవన భృతి లేకపోవడం, పిల్లలను పోషణ చదువులు భారంగా మారాయి. 2019 నుండి అధికారుల చుట్టూ కాలు అరిగేలాగా తిరిగిన ఎవ్వరు పట్టించుకోలేదని కన్నీరు మున్నీరయ్యారు. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో నియామకం చేపట్టి ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలలో మాత్రమే 13 మంది అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకుండా అధికారులు సాకులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు స్పందనలో ఫిర్యాదులు చేసిన ఫలితం లేదని అన్నారు. ఆర్టీసీ నుండి ఆగస్టులో ఉత్తర్వులు వచ్చిన ఇప్పటి వరకు అమలు చేయకపోవడం ఏంటి అని ప్రశ్నించారు. తమపై జాలి చూపించి అధికారుల వెంటనే స్పందించి తమకు న్యాయం చెయ్యాలనీ మహిళలు కోరుకున్నారు.

## స్కై ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోతిన ప్రవీణ్ కి ఫస్ట్ డేన్ బ్లాక్ బెల్ట్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 30: స్కై ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఈనెల 22- 23 తేదీల్లో నెల్లూరులో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పోటీల్లో మధురవాడకు చెందిన పోతిన ప్రవీణ్ ఫస్ట్ డేన్ బ్లాక్ బెల్ట్ సాధించాడని ముఖ్య శిక్షకుడు విశాఖపట్నం జిల్లా స్కై స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ లెంక అప్పల రాము తెలియజేశారు అలాగే నవంబర్ నెల 6-7-8-9 తేదీల్లో గోవా లో జరగబోయే 37%ష్ట్ర% నేషనల్ గేమ్స్ లో స్కై మార్షల్ ఆర్ట్స్ పోటీలకు మన ఆంధ్రప్రదేశ్ నుంచి 8 మంది బాలురు 8 మంది బాలికలు ఏ %శీ%పిక కావడం జరిగినది వారిలో మన విశాఖపట్నం జిల్లా జరుపున ప్రవీణ్ యంపిక కావడం విశేషం వీరికి నెలరోజులు నుంచి నెల్లూరు %ూ. జ%. సుబ్బారెడ్డి స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ స్కై చైర్మన్ ఇస్మాయల్ సార్ సెక్రటరీ ఇబ్రహీ%శీ% సార్ అధ్యర్యంలో కోచింగ్ ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా ప్రవీణ్ మాటాడుతు నా కోచ్ లెంక అప్పలరాము గారు నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గోవా లో జరిగే గేమ్ లో సాయశక్తుల పోరాడి బంగారు పతకం సాధించి ఆంధ్రప్రదేశ్ కి మన విశాఖపట్నం జిల్లా కి మంచి పేరు తెస్తాను అలాగే నన్ను అన్నివిధాలుగా సపోర్ట్ చేస్తన్న విశాఖపట్నం జిల్లా స్కై అసోసియేషన్ పెసిడెంట్ ఆబోతు అప్పల రాము గారికి వైస్ ప్రెసిడెంట్ బొడ్డపు బంగార్రాజు గారికి టీమ్ మేనేజర్ గవర ఈశ్వర రావు గారికి మిగతా సభ్యులు అందరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను

## సెల్ ఫోన్స్ తో కొంత మంది అధికారులు



మచిలీపట్నం అక్టోబర్ 30 ప్రజాపాలన:మచిలీపట్నం సోమవారం ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం లో కొంత మంది అధికారులను పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడంతో స్పందన కార్యక్రమం కు రెండు గంటలు అందుబాటులో లేకపోవడం తో కొంత మంది అధికారులు సెల్ ఫోన్లో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను సరిగా పట్టించుకోలేదని కొంత మంది ప్రజలు పెదవిరుస్తున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది స్పందన ఫిర్యాదులు పరిష్కరించబడటం లేదని... మరికొన్ని ఫిర్యాదులు కాలయాపన జరుగుతున్నాయి అని..ఫిర్యాదు దార్లు మళ్లీమళ్లీ ఫిర్యాదు చేయవలసి వస్తుందని ఇంకొందరు ఇలా ప్రజలలో భిన్న స్వరాలు వినిపిస్తూనాయి . స్పందన మీటింగ్ హాల్లో ఫిర్యాదు స్వీకరించడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలి. కానీ కొంత మంది అధికారులు నిర్లక్ష్యంగా ఫోన్లు చూసుకుంటూ, మాట్లాడుతూ కనిపించడంతో స్పందన కార్యక్రమానికి ఫిర్యాదు చేయడానికి వచ్చిన ప్రజలు అవక్కయ్యారు.

## సోలార్ స్కేటింగ్ షేర్స్ ఇంటర్నేషనల్ విన్నర్ దినేష్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 30: చైనాలో జరిగిన అంతర్జాతీయ సోలార్ స్కేటింగ్ షేర్స్ విభాగంలో వెల్లంకి గ్రామానికి చెందిన గొలగాని సురేష్ సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. సుమారు పది దేశాల నుండి వచ్చిన క్రీడాకారులు పై తన ప్రతిభను కనబరిచి ఈ ఘనంగా సాధించాడు దీనికన్నా ముందుగా జిల్లా స్థాయిలో సుమారు 50 ,మెడల్స్ నేషనల్ స్థాయిలో ఐదు గోల్డ్ మెడల్స్ పొందాడు, సుమారు 8 సంవత్సరాల కష్టానికి ప్రతిఫలంగా ఈ యొక్క విజయం సంకేతం అని తన ఇండియా కోచ్ సత్యం తెలిపారు. తన కొడుకు మెడల్ సంపాదించడం పట్ల దినేష్ తండ్రి శ్రీనివాసరావు ఆనందానికి అవధులు లేవు అంతర్జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ గెలుచుకున్న దినేష్ కు ఏపీ కోచ్ చిట్టిబాబు, స్కూల్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, స్కూల్ యజమాన్యం కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర మీడియా కన్వీనర్ గా చేని రాంబాబు



అమరావతి విజయవాడ అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధివిజయవాడ డివిజన్లో లోప్రెస్. క్లబ్ లో ఈ రో జున సంచారి జాతర అభివృద్ధి మండల పదవి బా ధ్యతల స్వీకరణలో భాగంగాఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట నియోజకవర్గం నుంచి పెనుగంచిప్రోలు గ్రామా నికి చెందిన చేని రాంబాబు రాష్ట్ర బీసీ నాయకులు ని సంచార జాతుల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేని రాంబా బు మాట్లాడుతూ నాకు సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర మీడియా కన్వీనర్ గా ఇచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని ఈ పదవి బాధ్యతలను నిబద్ధతతో నిస్వార్ధంగా నీతి నిజాయితీలతో నిర్వహి స్తానని ఎవరైతే సంచార జాతుల నుంచి అనేకమైన సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నారో ఆ యొక్క సమస్యను మీడియాపరంగా ప్రభుత్వానికి తెలిసేలా తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజ శ్రీ యోగి అతిధేశ్వరానందగిరి స్వామి,సంచార జాతు ల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలి వైకుంఠరావు, ధూళిపాళ్ల ఏసుబాబు రిటైర్డ్ ఎమ్మార్వో, దేవుళ్ళ మల్లికార్జునరావు, పొట్లూరు వరలక్ష్మి చైర్మన్, రొట్ట లక్ష్మి మహిళా అధ్యక్షురాలు, దొమ్మ సత్యవతి మహిళా ఉపాధ్యక్షురాలు, కటారి రవీంద్ర ఉపాధ్యక్షు లు, తేలి వైకుంఠరావు ప్రధాన కార్యదర్శి, మోపురి సు బ్రహ్మణ్యం కోశాధికారి, కొయ్యని ధర్మం రావు యూత్ అధ్యక్షులు, ప్రముఖులు సంచార జాతులకు సంబం ధించిన అన్ని నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రేపు 'వైఎస్సార్' అవార్డుల ప్రదానోత్సవం

**7 రంగాల్లో విశిష్ట సేవలందించిన 27 మంది వ్యక్తులు, సంస్థలకు పురస్కారాలు**

**23 వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, 4 వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులు**

**సామాన్యుల్లో అసామాన్యులు, పలు రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలు అందించిన వారికి అవార్డులు**

**ముఖ్య అతిథిగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

**అవార్డుల ప్రదానోత్సవానికి విశిష్ట అతిథిగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి**



**తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి**
**స్క్రీనింగ్ కమిటీ మెంబర్, ఈవో సెక్రటరీ సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్**

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్సార్ జీవిత సాఫల్య, వైఎస్సార్ సాఫల్య పురస్కారాలను వరుసగా మూడో ఏడాది ప్రదానం చేయనుందని స్క్రీనింగ్ కమిటీ మెంబర్, ఈవో సెక్రటరీ మరియు కమిషనర్ సమాచార, పౌరసంబంధాల శాఖ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే అవార్డుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, విశిష్ట అతిథిగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. 2023 ఏడాదికి గాను వివిధ రంగాల్లో సామాజిక అభ్యున్నతి కోసం అసామాన్య కృషి చేసి, విశిష్ట సేవలు అందించిన 27 మంది వ్యక్తులు, సంస్థలను అవార్డులతో సత్కరించనున్నారన్నారు. వ్యవసాయం, కళలు-సంస్కృతి, తెలుగు భాషా-సాహిత్యం, క్రీడలు, వైద్యం, మీడియా, సమాజ సేవ వంటి 7 విభాగాల్లో 23 వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, 4 వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులను ప్రదానం చేయనున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.10 లక్షల నగదు పురస్కారంతో పాటు మెమొంటో, మెడల్, ప్రశంసాపత్రం అందజేయనున్నారు. వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీతలకు రూ.5 లక్షల నగదు పురస్కారంతో పాటు మెమొంటో, ప్రశంసాపత్రం బహూకరించనున్నారని స్క్రీనింగ్ కమిటీ మెంబర్, ఈవో సెక్రటరీ మరియు కమిషనర్ సమాచార, పౌరసంబంధాల శాఖ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ప్రకటనలో స్పష్టం చేశారు.

అవార్డు గ్రహీతల వివరాలు..

వ్యవసాయం

1. శ్రీమతి. పాంగి వినీత, మహిళా రైతు, అల్లూరి సీతారామరాజు జిల్లా (వైఎస్సార్ అచీవ్‌మెంట్)
వ్యవసాయంలో సేంద్రీయ విధానాలను పాటించడం
రైతు సాధికార సంస్థ సహాయంతో వివిధ కషాయాల తయారీ.. రైతులకు పంపిణీ
పంట మార్పిడి విధానాన్ని కచ్చితంగా పాటిస్తూ ఏడాది పొడవునా వ్యవసాయ ఉత్పత్తుల సాగు
రైతులకు సేంద్రీయ వ్యవసాయ విధానాలపై అవగాహన..

2. డా. వై.వి. మల్లారెడ్డి, రైతు, అనంతపురం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
ప్రముఖ సామాజిక కార్యకర్త ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్థాపించిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డీటీ) లో 42 ఏళ్లుగా సేవలు
గత 15 సంవత్సరాలుగా అసియన్ ఫ్రాటెర్నా ఎకాలజీ సెంటర్ డైరెక్టర్
అనంతపురం జిల్లాలో 235 గ్రామాల పరిధిలో 60వేల మందికి పైగా రైతులు, భూమి లేనివారు మరియు ఇతర వర్గాలతో కలిసి వ్యవసాయం
జీవావరణం, పర్యావరణం, వాతావరణ మార్పు, వ్యవసాయం, పేదరిక నిర్మూలన, మహిళాభివృద్ధి, పిల్లల విద్య వంటి రంగాలలో విశేష సేవలు

ఆర్ట్ అండ్ కల్చర్ (కళలు, సంస్కృతి)

3. యడ్ల గోపాలరావు, రంగస్థల కళాకారుడు, శ్రీకాకుళం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
చిన్ననాటి నుంచే కళలపై మక్కువ.. నక్షత్రక, శ్రీకృష్ణ, శ్రీరాముడి పాత్రలకు జీవం
14 ఏళ్ల వయసులో సాంఘిక నాటకాల ద్వారా అరంగేట్రం
ఐదు దశాబ్ధాలుగా సాంఘిక, పౌరాణిక పాత్రల ద్వారా వేలాది ప్రదర్శనలతో కళాభిమానుల మెప్పు

4. తలిశెట్టి మోహన్, శ్రీకాళహస్తి కలంకారీ కళాకారుడు, తిరుపతి (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
1974 నుంచి కలకంకారీ కళకు విశేష సేవలు
అద్దకం, ఫ్యాబ్రిక్ తయారీలో నేటి కళాకారులకు శిక్షణ
1990 లో కేంద్ర టెక్స్ టైల్స్ మంత్రిత్వశాఖ ద్వారా నేషనల్ మెరిట్ అవార్డును అందుకున్నారు
1997లో కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ నుండి జాతీయ అవార్డు సర్టిఫికెట్ స్వీకరించారు.

5. కోట సచ్చిదానంద శాస్త్రి, హరికథ, బాపట్ల (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
ప్రసిద్ధ హరికథా విద్వాంసుడైన కోట సచ్చిదానంద శాస్త్రి ఆదిభట్ల నారాయణ దాసు యొక్క ప్రియశిష్యులు
ఈయన హరికథలు, సినిమా చూస్తున్నట్లు ఉంటాయని నానుడి
రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలోనూ 1500కు పైగా చిలుకు ప్రదర్శనలిచ్చి అనేక ప్రశంసలు, సన్మానాలు అందుకున్నారు.
భారత ప్రభుత్వం 2023 సంవత్సరానికిగాను పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది

6. కోన సన్యాసి, తప్పెటగుళ్లు, శ్రీకాకుళం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
తప్పెటగుళ్లు సన్యాసి అంటే ఉత్తరాంధ్రలో ఫేమస్
తెలుగు జానపదాలకు తప్పెటగుళ్లు పాట, ఆటతో దేశవ్యాప్తంగా కీర్తి తెచ్చిన కోన సన్యాసి
ఆదరణ తగ్గినా కూడా అంతరించిపోతున్న కళకు జీవం పోస్తున్న కోన సన్యాసి
తన ఇద్దరు కుమారులకు తప్పెటగుళ్లు కళను నేర్పిన కోన సన్యాసి
ఊరిలోను ఇరుగుపొరుగు యువతకు తప్పెటగుళ్లు కళను నేర్పుతున్న సన్యాసి

7. ఉప్పాడ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ, కాకినాడ (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
1938లో తన కార్యకలాపాలను ప్రారంభించిన ఉప్పాడ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ, కాకినాడ
మొత్తం 515 మంది సభ్యులను కలిగి ఉన్న ఉప్పాడ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ
వైఎస్సార్ నేతన్న నేస్తం, చేనేత పింఛన్లు, చేనేత ముద్ర పథకం, క్లస్టర్లు వంటి అనేక ప్రభుత్వ పథకాలు సొసైటీ ద్వారా అమలు
ఉప్పాడ జమ్దానీ చీర అనేది ఉప్పాడలో నేసిన పట్టు చీర శైలి..
ఇది వస్తువుల భౌగోళిక సూచికల (రిజిస్ట్రేషన్ మరియు రక్షణ) చట్టం, 1999 ద్వారా నమోదలు

8. ఎస్వీ రామారావు, అంతర్జాతీయ చిత్రకారుడు, కృష్ణా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
1936లో జన్మించిన డా.ఎస్వీ రామారావు ప్రముఖ కళాకారుడు, కవి, విద్యావేత్త మరియు రచయిత
సమకాలీన ప్రపంచ కళాత్మక సంప్రదాయానికి మరింత వన్నె తీసుకొచ్చారు
తూర్పు మరియు పశ్చిమ కళలకు వారధిగా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు
28 ఏళ్ల వయసులో ఉండగా ఎస్వీ రామారావును లండన్ లోని ప్రధాన పత్రికలన్నీ మేధావిగా కీర్తించాయి

9. శ్రీమతి. రావు బాలసరస్వతి, తొలి తరం నేపథ్య గాయని, నెల్లూరు (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
1928లో జన్మించిన రావు బాలసరస్వతీ తొలితరం తెలుగు చలనచిత్ర నటి మరియు నేపథ్యగాయని
లలిత సంగీత సామ్రాజ్ఞిగా రావు బాలసరస్వతి అత్యంత ప్రసిద్ధి పొందారు
ఆకాశవాణి సంగీత కార్యక్రమాలలో ఈమె కంఠం తెలుగు వారికి సుపరిచితం
సినిమాలలో నేపథ్యగాయనిగా ఈవిడ తెలుగు వారికి ఎంతో ప్రీతిపాత్రురాలు
ఆరవ ఏటనే బాలసరస్వతి గాత్ర మాధుర్యం ప్రారంభమైంది

10. తల్లావజుల శివాజీ, చిత్రకారుడు, రచయిత, పాత్రికేయుడు, ప్రకాశం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
జననం విద్యాభ్యాసం ఒంగోలులో, కళాసాహిత్య విషయాలలో పితామహులు తల్లావజుల శివశంకర శాస్త్రి నుంచి నేర్చుకున్నారు
బొమ్మలు గీయడం చిన్నప్పటినుంచే స్వయంకృషితో నేర్చుకున్నారు.
పాత్రికేయుడిగా ఉద్యోగవిరమణ అనంతరం ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు
ప్రకృతి, ఆ జీవనవిధానపు స్వచ్ఛత, సరళత, నిరాడంబరతలు భారతీయ సంస్కృతి, ఇతిహాసాలలు వీరి చిత్రాల్లో స్పష్టంగా కనిపిస్తాయి.
చక్కటి రచయిత, కళావిమర్శకుడు అయిన శివాజీ ఎన్నో చిత్రప్రదర్శనలు చేశారు.

11. డా. చిగిచెర్ల కృష్ణా రెడ్డి, జానపద కళలు, అనంతపురం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రికార్డు స్థాయిలో 35 పీహెచ్‌డీ డిగ్రీలు, 66 ఎంఫిల్ డిగ్రీలను ప్రదానం చేసి, జానపద కళలను పర్యవేక్షించి మార్గదర్శకత్వం వహించిన దేశంలోనే ఏకైక ప్రొఫెసర్‌గా ఘనత సాధించారు.
ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జానపద ప్రదర్శన కళలలో మొట్టమొదటిసారిగా పీహెచ్‌డీ అందించడంలో ప్రత్యేకతను సాధించారు.
జానపద కళలు, జానపద సంస్కృతిపై 14 పుస్తకాలను రచించారు మరియు 3 పుస్తకాలను సవరించారు మరియు అనేక పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు.

12. శ్రీమతి. కలీసాహెబీ మహబూబ్- శ్రీ. షేక్ మహబూబ్ సుబానీ దంపతులు, నాదస్వరం, ప్రకాశం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
ప్రకాశం జిల్లా, పెద కొత్తపల్లికి చెందిన షేక్ మహబూబ్ సుబానీ ప్రముఖ సంగీత విద్వాంసుల కుటుంబానికి చెందినవారు.
కలీసాహెబీ మహబూబ్ పూర్వీకులు కూడా ప్రసిద్ధ నాదస్వరం విద్వాంసులు కావడం విశేషం
శ్రీమతి. కలీసాహెబీ మహబూబ్- శ్రీ. షేక్ మహబూబ్ సుబానీ దంపతులు దేశవ్యాప్తంగా మరియు అబుదాబి, బ్రస్సెల్స్, కెనడా, దుబాయ్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, మలేషియా, శ్రీలంక, %ఖూా డ ఖఖ%లో దాదాపు అన్ని దేశాలలో నాదస్వర కచేరీలను ప్రదర్శించారు.

సాహిత్యం

13. ప్రొ. బేతవోలు రామబ్రహ్మం, పశ్చిమ గోదావరి (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
ఈయన ప్రముఖ సంస్కృతాంధ్ర పండితుడు, పద్యకవి, అవధాని, కథకుడు, అనువాదకుడు, విమర్శకుడు, వ్యాఖ్యాత అంతకుమించి అధ్యాపకులు.
కొవ్వూరు సంస్కృత కళాశాలలో భాషా ప్రవీణ చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగు చదివారు
నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య తూమాటి దొణప్ప పర్యవేక్షణలో తెలుగు వ్యాకరణాలపై సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేశారు
దేవీ భాగవతం వచన రచన ద్వారా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందారు

14. ఎండీ ఖదీర్ బాబు, రచయిత, నెల్లూరు (వైఎస్సార్ అచీవ్‌మెంట్)
మహమ్మద్ ఖదీర్ బాబు ప్రసిద్ధ తెలుగు కథా రచయిత
నూతన తరం తెలుగు కథకులలో ఖదీర్ బాబుది ప్రత్యేకమైన స్థానం
ప్రసిద్ధ కథకుడు మధురాంతకం రాజారామ్ స్మృతికి నివాళిగా 'కథాకోకిల' అవార్డును అందుకున్నారు
ప్రపంచంలోని వివిధ భాషల సాహిత్యాన్ని ఇంగ్లీషులో అనువదించడానికి ప్రతి ఏటా బ్రిటీష్ కౌన్సిల్ అందించే ప్రతిష్ఠాత్మక 'చార్లెస్ వాల్లెస్ ఫెలోషిప్ ' కు మహమ్మద్ కథలు ఎంపికయ్యాయి.
తెలుగు కథలకు ఈ ఫెలోషిప్ దొరకడం ఇదే తొలిసారి.

15. శ్రీమతి. మహజబీన్, నెల్లూరు (వైఎస్సార్ అచీవ్‌మెంట్)
ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త, న్యాయవాది, తెలుగు కవయిత్రి మరియు స్త్రీవాద రచయిత్రి అయిన శ్రీమతి. మహజబీన్ స్వస్థలం నెల్లూరు
న్యాయవాద విద్యను కూడా అభ్యసించిన శ్రీమతి. మహజబీన్ తన కవితా సంకలనం "ఆకు రాలు కాలం" 1997లో ప్రచురితమైంది.
ఈమె కవిత్వం ప్రధానంగా లింగ న్యాయం, శాంతి, పర్యావరణం, మహిళలు మరియు పిల్లల హక్కులపై దృష్టి పెట్టడం విశేషం

16. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
నామిని సుబ్రమణ్యం నాయుడు చిత్తూరు జిల్లాకు చెందిన ఒక సుప్రసిద్ధ రచయిత
1980, 1990లలో ఈయన కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి
సాధారణమైన రాయలసీమ వాడుక భాషలో పిల్లల తేలికగా అర్థం చేసుకునేలా కొన్ని పుస్తకాలు రచించారు
ఆయన జీవితానుభవాలనే కథలుగా రచించి పాఠకుల మన్ననలు పొందారు
నామిని విలక్షణమైన రచనాశైలిని, చమత్కారాన్ని బాపూ, స్వర్గీయ పీ.వీ.నరసింహారావు మొదలైన ప్రముఖులెందరో ప్రశంసించారు.

17. అట్టాడ అప్పలనాయుడు, శ్రీకాకుళం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
అట్టాడ అప్పల్నాయుడు ఉత్తరాంధ్రకు చెందిన ప్రసిద్ధ కథా, నవలా రచయిత
కోటిపాం జిల్లా పరిషత్ హైస్కూలులో పదవ తరగతి వరకు చదువుకున్నారు
శ్రీకాకుళ సాయుధ పోరాటం వైపు ఆకర్షితులై జననాట్యమండలిలో పనిచేశారు
పార్వతీపురంలో ఇంటర్మీడియట్ చదివి జంఝావతి రిజర్వాయర్ నిర్మాణంలో కూలీగా పనిచేశారు
నాగావళి వారపత్రికలో పనిచేసి గ్రామీణ బ్యాంక్ లో ఉద్యోగం సాధించి పదవీ విరమణ చేశారు
తన మిత్రులతో కలిసి శ్రీకాకుళ సాహితి అనే సంస్థను స్థాపించారు

క్రీడా విభాగం

18. పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్, గుంటూరు (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
పుల్లెల గోపీచంద్ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు
ప్రస్తుతం భారత జాతీయ బ్యాడ్మింటన్ జట్టుకు చీఫ్ నేషనల్ కోచ్‌గా ఉన్నారు
ఈయన 2001లో ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు

19. శ్రీమతి. కరణం మల్లీశ్వరి, వెయిట్ లిఫ్టింగ్, శ్రీకాకుళం (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
కరణం మల్లేశ్వరి శ్రీకాకుళానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి
2000 లో జరిగిన సిడ్నీ ఒలంపిక్స్ లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించారు
2022లో కరణం మల్లీశ్వరికి 'బీబీసీ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ప్రదానం చేశారు

వైద్య రంగం

20. డా. ఇండ్ల రామ సుబ్బారెడ్డి, మానసిక వైద్య నిపుణులు, రచయిత, ఎన్టీఆర్ జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో 25.10.1953లో జన్మించారు
విజయవాడలో గత 40 సంవత్సరాలుగా కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్‌గా ప్రాక్టీస్ చేస్తూ, 50 పడకల మానసిక వ్యాధుల ఆసుపత్రి "ఇండ్లాస్" డైరెక్టర్‌గా గుర్తింపు పొందారు
ముంబైలోని ఇండ్లాస్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ (%×జ+జ%) డైరెక్టర్
డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులయ్యారు

21. డా. ఈసీ వినయ్ కుమార్, స్వచ్ఛంద సేవా సంస్థ, డాక్టర్, వైఎస్సార్ జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ, బీఏహెచ్ఏ సర్వే, గురకకు శస్త్రచికిత్స, రైనోప్లాస్టీ, మైక్రో ఇయర్ సర్జరీలలో ప్రసిద్ధులైన ఈఎన్‌టీ స్పెషలిస్ట్
హైదరాబాద్ అపోలో హెల్త్ సిటీతో అనుబంధం కలిగి ఉన్న డా. ఈసీ వినయ్ కుమార్ ట్రస్ట్ తో పాటు వినికిడి లోపం ఉన్నవారికి సహాయం చేయడానికి సాహి సొసైటీని ప్రారంభించారు

మీడియా రంగం

22. గోవిందరాజు చక్రధర్, సీనియర్ జర్నలిస్ట్, కృష్ణా జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
జర్నలిస్టుగా, రచయితగా, ప్రచురణకర్తగా గోవిందరాజు చక్రధర్ ది సుదీర్ఘ ప్రస్థానం
మీడియా వ్యాఖ్యాత, అనువాదకుడు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్ సృష్టికర్తగా సేవలు
నాలుగు దశాబ్దాల అనుభవంతో తెలుగు యూనివర్సిటీ నుంచి జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించారు

23. కె. హనుమంత రెడ్డి (హెచ్‌ఆర్కే), ఆధునిక, సంస్కరణవాద కవిత్వం, కర్నూలు (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
ప్రముఖ ఆధునిక, సంస్కరణవాద కవిత్వంలో దిట్ట కె. హనుమంతరెడ్డి.. హెచ్‌ఆర్కే అనేది ఈయన పేరుకు సంక్షిప్త రూపం
ఈయన కలం అసలు పేరు హనుమంత రెడ్డి కొద్దెల
కర్నూలు జిల్లాలోని 'గని' అనే మారుమూల గ్రామంలో 1951లో పేద రైతు కుటుంబంలో జన్మించారు

సామాజిక సేవ

24. శ్రీ. బెజవాడ విల్సన్, ఎన్టీఆర్ జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
1966లో జన్మించిన బెజవాడ విల్సన్ ప్రముఖ సామాజిక నాయకులు
మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలన , నిర్మాణం, ఆపరేషన్ మరియు ఉపాధి కోసం విశేష కృషి చేస్తున్నారు
భారతీయ మానవ హక్కుల సంస్థ సఫాయి కర్మచారి ఆందోళన్ (%ాఖూా%) వ్యవస్థాపకులలో ఒకరు
2016లో ఈయన రామన్ మెగసెసే అవార్డుతో సత్కరించబడ్డారు

25. శ్యాంమోహన్, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (వైఎస్సార్ అచీవ్‌మెంట్)
దక్షిణాది రాష్ట్రాల్లోని గిరిజన మరియు దళిత గ్రామాల్లోని సమస్యలను వారి విజయాలను తెలియజేసే విధంగా ఒక యూట్యూబ్ ఛానెల్ స్థాపించారు
తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా అవగాహన కార్యక్రమాలను, ప్రసంగాలను ప్రదర్శిస్తున్నారు
కార్టూనిస్ట్ అయిన చిత్రాలు జాతీయ, అంతర్జాతీయ పత్రికలు, జర్నల్‌లో ప్రదర్శించబడ్డాయి
ఈయన రెండు ప్రముఖ తెలుగు పత్రికల డెస్కులో కూడా పనిచేశారు

26. నిర్మల హృదయ భవన్, ఎన్టీఆర్ జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
మదర్ థెరిసా సోదరీమణులు నిర్వహిస్తున్న మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నిర్మల్ హృదయ్ భవన్‌ను 1973లో మదర్ థెరిసా ప్రారంభించారు.
ఇదొక కులం, మతం లేదా మతంతో సంబంధం లేకుండా పేదలను ఆదుకునే లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ
వీధుల్లో ఒంటరిగా ఉన్నవారిని, అనారోగ్యంతో మరియు ఎవరూ పట్టించుకోని వారిని ఇంటి సంరక్షణకు నోచుకోనివారిని ఆదుకుని రక్షణ కల్పిస్తోంది.
వారికి మందులు మరియు అవసరమైన సహాయం అందజేస్తుంది.

27. డా. జి. సమరం, ఎన్టీఆర్ జిల్లా (వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్)
డా. గోపరాజు సమరం ప్రముఖ వైద్యులు, సంఘ సేవకుడు, రచయిత కూడా
వైద్యవిజ్ఞాన సంబంధించిన విషయాలపై తెలుగులో అనేక గ్రంథాలు రచించారు
కాకినాడ రంగరాయ వైద్య కళాశాల నుండి ఎం.బీ.బీ.ఎస్. పట్టా పొందిన సమరం 1970లో విజయవాడలో వైద్యునిగా వృత్తిజీవితాన్ని ప్రారంభించాడు.
వందలాది ఉచిత వైద్యశిబిరాలు, టీకావైద్యం క్యాంపులు, నేత్ర శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పోలియో శస్త్రచికిత్సా శిబిరాలు, కుటుంబ నియంత్రణ శిబిరాలు, హెచ్.ఐ.వీ. రక్తపరీక్షా శిబిరాలు నిర్వహించటంలో ప్రధానపాత్ర పోషించారు
1996-97లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పనిచేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 31,అక్టోబరు 2023

## ‘కశ్మీర్’ కొనసాగింపే ‘న్యూస్‌క్లిక్’

న్యూస్‌క్లిక్ జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ఇటీవల చేసిన దాడి కశ్మీర్‌లో చేపట్టిన క్రూరమైన పద్ధతులు, నిస్సిగ్గు చర్యలను అధిగమిస్తోంది. ఎఫ్ఐఆర్‌లో చేసిన ఆరోపణలు అస్పష్టంగా ఉన్నాయి. జర్నలిస్టులు, చురుకుగా పని చేసే కార్యకర్తలు, విద్యావేత్తలు, న్యాయవాదులు, ఎవరైనా కానిండి మతి తప్పిన ఈ ప్రభుత్వంపై అసమ్మతి తెలిపితే వల విసిరి పట్టేస్తామన్న హెచ్చరిక జారీ చేయడమే ఇది. ‘న్యూస్‌క్లిక్’తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న జర్నలిస్టులు, కంట్రిబ్యూటర్లపైన ఢిల్లీ పోలీసు ప్రత్యేక విభాగం ప్రత్యక్షంగా దాడి చేసింది. ఇప్పటికే కశ్మీర్‌లో జర్నలిస్టులు మరణిస్తూ కురిపించే నిప్పుల సెగను తగ్గించిన నేపథ్యాన్ని భారత ప్రభుత్వం అరువు తెచ్చుకుంది. ఈ పోలిక ఇప్పుడు అదృశ్యమైపోయింది. తెల్లవారుజామునే తలుపులు కొట్టి, ఉన్నట్టుండి ఊడిపడినట్టు అనుమానం లేని వ్యక్తులను కూడా లొంగదీసుకొన్నారు. వారి ఎలక్ట్రానిక్ పరికరాలను చట్టవ్యతిరేకంగా స్వాధీనం చేసుకుని, గంటల తరబడి ప్రశ్నించి చాలా ఇబ్బంది కలిగించారు.చాలా ఏళ్ళ క్రితం తమకు వ్యతిరేకంగా జర్నలిస్టుల రాతలను తమపై ప్రయోగించిన ఆయుధాలుగా తలచి, వాటిని భరించరానివిగా భావించి, అస్పష్టమైన ఆరోపణలు చేశారు. వారిపైన నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని ఇవ్వలేదు సరికదా, ‘న్యూస్‌క్లిక్’ వ్యవస్థాపక ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థ పై ‘ఉపా’ చట్టం కింద అనేక ఆరోపణలు చేసి ఆయన్ని అరెస్టు చేశారు. ఇదంతా కశ్మీర్‌లో అణచివేత కొనసాగింపుగానే చేపట్టారు.గత వారం జరిగిన ఈ సంఘటన ఒక్కటే కాదు. గత కొంత కాలంగా ఆసేతు హిమాచల పర్యంతం ఎంతో పకడ్బందీగా జర్నలిస్టులపైన చేస్తున్న దాడుల్లో భాగంగానే ఈ దాడి జరిగింది. విపరీతమైన స్థాయిలో జరిగిన ఈ దాడి కచ్చితంగా మనం ఊహించనంతటి తీవ్ర పరిణామంగా భావించవచ్చు. పత్రికలపైన, మానవ హక్కుల కోసం పోరాడే వారిపైన, అసమ్మతి వాదులపైన ప్రభుత్వం పెద్ద ఎత్తున తన బలాన్నంతా ప్రయోగిస్తోందన్న విషయం ఈ సంఘటన ద్వారా స్పష్టమవుతోంది. భారత దేశంలో పత్రికా స్వేచ్ఛ నరేంద్ర మోడీ పాలనలో అనేక ఇబ్బందులకు గురవుతోంది.జర్నలిస్టులపై నిఘా పెట్టడం, వారిని నేరస్థులుగా పరిగణించం, నిశ్శబ్దంగా పత్రికల నోళ్ళు నొక్కేయడం, అలా కాకపోతే, వాటిని ప్రభుత్వ అనుకూల వ్యాపారులు స్వాధీనం చేసుకునేలా చేస్తున్నారు. దాంతో పాటు పత్రికలను, వాటి వాహనాలను ప్రభుత్వ అనుకూల ప్రచారానికి ఉపయోగించడం, తప్పుడు వార్తలను, తప్పుడు సమాచారాన్ని, విద్వేషపూరిత ఉపన్యాసాలను ప్రసారం చేయడం, అసమ్మతి వాదులపైన దూషణల పర్వాన్ని కొనసాగించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. పత్రికా స్వేచ్ఛ విషయంలో 180 దేశాలకు గాను భారత దేశం 161వ ర్యాంకుకు పడిపోయింది. ఫ్రీ స్పీచ్ కలెక్టివ్ సమాచారం ప్రకారం 16 మంది జర్నలిస్టులపై ‘ఉపా’ చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఏడుగురు జర్నలిస్టులు ఇంకా జైళ్ళలో మగ్గుతున్నారు. భారత దేశంలో గత కొన్నేళ్ళుగా పత్రికా స్వేచ్ఛ ఎలా ఉందో దాని వేగవంత రూపాన్నే ఇప్పుడు మనం చూస్తున్నాం. ఇది చాలా దారుణంగా వున్నప్పటికీ, అదేమీ నాకు ఆశ్చర్యం కలిగించడం లేదు. మోడీ ప్రభుత్వం వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీవ్రమైన నిరాశతో తిరుగులేని తన అధికారంతో అడ్డుగోడలు నిర్మించేస్తోంది. ప్రతి విమర్శపైన నిరసన వినిపించినా బలమైన దెబ్బ కొట్టాలని భావిస్తోంది. కశ్మీర్‌లో చేసిన ఒక విజయవంతమైన ప్రయోగంతో సిద్ధమవుతోంది. దానికి ప్రతిరూపంగా ఒక భారతదేశ స్థాయిలో ఒక చిన్న ప్రయోగాన్ని చేసింది. కశ్మీర్‌కున్న ఇబ్బందికరమైన చరిత్ర వల్ల మిగతా భారత దేశంతో పోల్చుకుంటే జమ్ము కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛ, న్యూఢిల్లీ అభద్రత వల్ల, హింసాత్మకమైన ఘర్షణ వల్ల ఎప్పటికీ భిన్నంగానే ఉంటుంది. ఇప్పటికే చేసిన దాడులతో విసుగెత్తిపోయి అలసిపోయిన కశ్మీర్‌పై బిజెపి 2019 నుంచి చివరి దెబ్బ తీయడం మొదలు పెట్టింది.బిజెపి చేపట్టిన కశ్మీరి ముస్లింల శరీర శాస్త్ర అతిక్రమణతో ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో అది సులభతరమైంది. ఎందుకంటే మిగిలిన భారత దేశంలో జర్నలిస్టులు, మేధావులు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం తరపున నిలబడడానికి విఫలమైన విషయాన్ని ఎవరు పట్టించుకుంటారు. కశ్మీర్‌లో పత్రికా రంగంపైన 2021లో తీవ్రతరంగా విరుచుకుపడి, అరెస్టులు చేసి, క్రిమినల్ కేసులు పెట్టి, జర్నలిస్టులను చావకొట్టి, కశ్మీరి ప్రెస్‌క్లబ్‌ను బలవంతంగా మూసివేస్తే, దానికి నిరసనగా వివిధ పత్రికా సంఘాల తరపున ప్రకటనలు, కొద్ది మంది జర్నలిస్టుల నుంచి కథనాలు మాత్రమే వచ్చాయి. ఆ సమయం లో దేశ వ్యాప్తంగా ఒక స్థిరమైన ప్రచారం జరిగినట్టయితే బాగుండేది. కారణాలేమైనప్పటికీ అది జరగలేదు.కశ్మీర్‌లో జరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా గట్టిగా నోరు విప్పకపోతే ఆ దారుణాలే ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తాయని ఢిల్లీ జర్నలిస్టులకు ఆ సమయంలో నేనొక హెచ్చరిక చేశాను. దానికి చాలా మంది భయపడిపోయి, అది కశ్మీర్‌కు మాత్రమే పరిమితమైందని అన్నారు. నిజానికి అది చాలా తప్పు. మార్చి 2023లో నూతన డిజిటల్ నిబంధనలు రావడంతో బిబిసి డాక్యుమెంటును నిషేధించి, దాని కార్యాలయంపైన దాడులు చేశారు. కశ్మీరి ప్రయోగం ఎలా పొడిగించారో నేనప్పుడు ఒక వ్యాసం రాశాను. నేను కూడా పొరపాటు పడి ఉండవచ్చు. కశ్మీర్‌లో అనుసరించిన అతి దారుణమైన విధానాన్ని ‘న్యూస్‌క్లిక్’ పై జరిగిన దాడిలో అధిగమించేశారు. ఎఫ్ఐఆర్‌లో చేసిన ఆరోపణలు ఏమాత్రం అస్పష్టంగా లేవు. జర్నలిస్టులు, చురుకుగా పనిచేసే కార్యకర్తలు, విద్యావేత్తలు, న్యాయవాదులు ఎవరైనా కానిండి మతితప్పిన ఈ ప్రభుత్వంపై అసమ్మతి తెలిపితే వల విసిరి పట్టేయాలన్న ఉద్దేశంతో ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో చేసిన చక్కటి ఆరోపణలు ఎలా ఉన్నాయంటే అసోసియేషన్లు, కల్పిత అసోసియేషన్లు తప్పుచేసినట్టు చూపించేలా ఉన్నాయి. ఇది కాస్త కశ్మీర్ వ్యవహారానికి దగ్గరగా కనిపించేలా ఉన్నాయి. ‘న్యూస్‌క్లిక్’ పైన చేసిన ప్రచారం చాలా పెద్దది. ఇది కేవలం ప్రారంభం మాత్రమే.వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలలో గెలుస్తామో లేదో అన్న నిరాశతో బిజెపి వున్నట్టు దీన్ని బట్టి స్పష్టమవుతోంది. కశ్మీర్‌లో ఏళ్ళ తరబడి సైన్యాన్ని దించి, అణచివేతతో ఎలా చావకొట్టారో, అలాగే దేశ వ్యాప్తంగా ఆ దుస్సాహసమే చేసి దాన్ని మరింత వేగవంతం చేయాలనుకుంటున్నారు. కానీ కశ్మీర్‌లో ఒక క్రమపద్ధతిలో పత్రికా స్వేచ్ఛను తిరస్కరించడం, శాశ్వతంగా భయాన్ని కల్పించడం, సమన్వయంతో మాటిమాటికీ దాడులు చేసి శక్తిలేకుండా నిస్సహాయులను చేయడం వంటివి వారికి ఉపయోగపడే గుణపాఠాలు. వీటితో పాటు ఎవరైతే గట్టిగా నిలబడతారో వారిని చిదిమేయడాన్ని గమనించాను. పాక్షికంగా గాని, పూర్తిగా గాని లొంగిపోయిన వారిని కూడా వదిలిపెట్టలేదు. కశ్మీర్‌లో జర్నలిస్టులు ఇప్పుడు చాలా అరుదుగా మాత్రమే కీలకమైన విషయాలపైన రిపోర్టు చేసి తప్పించుకుంటారు. వారిపైన విరుచుకుపడడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.కశ్మీర్‌లో ఏం జరుగుతోందో మనకు ఏమీ తెలియడం లేదు. ఎందుకంటే, వార్తలు సమాచారం అనే కక్ష్యకు కశ్మీర్ చాలా దూరంగా జరిగిపోయింది. నిర్మోహమాటంగా నిజం చెప్పాలంటే కశ్మీర్ చరిత్ర కానీ, అక్కడి రాజకీయాలు కానీ మిగతా భారత దేశానికి అన్వయించవు.

# ఈ ఎన్నికల్లో కనిపించని ‘ఇండియా’



కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలో గల ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఉమ్మడిగా ఎదుర్కొనేందుకు ‘ఇండియా’ పేరుతో ఏర్పడిన ప్రతిపక్షాల కూటమి ఉనికి ఆ తర్వాత మొదటిసారిగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరుగుతున్న ఎన్నికలతోనే ఉనికి కనిపించడం లేదు. ఏ ఎన్నిక, ఎక్కడ జరిగినా భాగస్వామ్య పక్షాలు అన్నీ కలిసి ఒకే అభ్యర్థిని నిలబెట్టాలని ముంబై భేటీలో నిర్ణయించి సుమారు రెండు నెలలవుతున్నా ఆ దిశలో కనీసం ప్రాథమిక చర్చలు కూడా జరపలేదు. పైగా మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పొత్తుకు సై అని, చర్చలు అంటూ తమ చుట్టూ ఎస్‌పి నేతలను తిప్పించుకొని, ఆ తర్వాత ఏకపక్షంగా అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ నేతల వైఖరిపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. చివరకు గత ఎన్నికల్లో తమ పార్టీ గెలుచుకున్న రెండు సీట్లలో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టడం పట్ల ఆగ్రహం చెందుతున్నారు.‘ఇండియా’ కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితమా? అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ‘పెద్దన్న’ పాత్ర వహిస్తున్నట్లు విమర్శలు గుప్పించారు. మధ్యప్రదేశ్‌లో తమకు సీట్లు ఇవ్వకుండా ఉత్తర ప్రదేశ్‌లో ఏ విధంగా అడుగుతారు అంటూ నిలదీశారు. పైగా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో పిడిఎ (వెనుకబడిన వర్గాలు, దళితులు, అల్పసంఖ్యాక వర్గాలు) విజయం సాధిస్తుందని ప్రకటించడం ద్వారా వచ్చే లోక్‌సభ ఎన్నికలలో ‘ఇండియా’ కూటమి ఉండదన్నట్టుగా అఖిలేశ్ పరోక్ష సంకేతాలు ఇచ్చినట్లయింది. వాస్తవానికి ఈ కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు కాంగ్రెసేతర పక్షాల నుండి ప్రారంభం అయ్యాయి. నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, శరద్ పవార్ వంటివారు చొరవ తీసుకున్నారు. వారి కృషి ఫలితంగానే కాంగ్రెస్‌తో వేదిక పంచుకోవడానికి ఏమాత్రం సిద్ధంగా లేని అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్ వంటి వారు సహితం చేతులు కలిపారు.అయితే కూటమి బలోపేతం అయ్యే అవకాశాలు గమనించిన కాంగ్రెస్ దాని నేతృత్వం కోసం ఆరాటపడటం ప్రారంభమైంది. అందుకనే ఇప్పటి వరకు కన్వీనర్‌ను కూడా నియమించే ప్రయత్నం చేయడం లేదు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో ముంబైలో 28 పార్టీలతో జరిగిన కూటమి సమావేశంలో సీట్ల సర్దుబాటు ప్రయత్నం వెంటనే ప్రారంభించాలని కూడా నిర్ణయానికి వచ్చారు. అందుకోసం ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సీట్ల సర్దుబాటు ప్రక్రియను నెల రోజుల లోపుగా పూర్తి చేస్తామని ప్రకటించారు.అయితే ఈ నిర్ణయం తీసుకొని సుమారు రెండు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఆ దిశలో ప్రయత్నాలు జరగడం లేదు. ఆ తర్వాత కూటమి సమావేశం జరగనే లేదు. పైగా, అక్టోబర్ ప్రారంభంలో భోపాల్ తో ప్రారంభించి పలు రాష్ట్రాల రాజధానులలో ఉమ్మడి బహిరంగ సభలు జరపాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ దిశలో ఎటువంటి ముందడుగు లేదు. అందుకు కూడా ప్రధాన కారణం కాంగ్రెస్ ఆసక్తి చూపకపోవడమే.సెప్టెంబర్ 14న శరద్ పవార్ ఇంట్లో 14 మంది సభ్యుల సమన్వయ కమిటీ ఈ విషయమై సమావేశమైనా ఎటువంటి పురోగతి సాధించలేకపోయారు. సీట్ల సర్దుబాటుకు అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన ఫార్ములా పనికి రాదని, ప్రతి రాష్ట్రంలో స్థానికంగా నెలకొన్న పరిస్థితులను బట్టి సర్దుబాట్లు చేసుకోవాలని నిర్ణయించారు. వాస్తవానికి ఈ కూటమి 400 సీట్లలో ఒకే అభ్యర్థిని నిలబెట్టే అవకాశం ఉందని గ్రహించిన బిజెపి కంగారు పడి, ఎన్నెన్నో ఆత్మరక్షణ ప్రయత్నాలు ప్రారంభించింది. 2019 ఎన్నికల తర్వాత మొదటిసారిగా ఎన్‌డిఎ సమావేశం ఏర్పాటు చేసింది. ఎన్‌డిఎలోకి కొత్త పక్షాలను ఆకట్టుకునే ప్రయత్నం ప్రారంభించింది. మహిళా బిల్లు, జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరసత్వం వంటి పలు కొత్త అంశాలను తెరపైకి తెచ్చింది. కానీ, కేవలం కాంగ్రెస్ ముభావంగా ఉంటుండడంతో ప్రతిపక్షాల సీట్ల సర్దుబాటు ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. ఏ ఎన్నికలు వచ్చినా కలిసి పని చేయాలని ‘ఇండియా’ కూటమిలోని కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు మధ్య ప్రాథమిక అవగాహన కుదిరినా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఎక్కడా అటువంటి ప్రయత్నాలు జరగడం లేదు. మధ్యప్రదేశ్‌లో ఎస్‌పి 18 చోట్ల అభ్యర్థులను నిలబెడుతుండగా, మిజోరాంలో ఆప్ పోటీ చేస్తున్నది. తెలంగాణలో కాంగ్రెస్, వామపక్షాల మధ్య సయోధ్య ప్రశ్నార్థకంగా మారింది. సీట్ల సర్దుబాట్ల గురించి కాంగ్రెస్ దాటవేసే ప్రయత్నం చేసేందుకు బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ఆ దిశలో చర్చలు జరిపేందుకు దాటవేస్తున్నట్లు స్పష్టం అవుతుంది.ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో 3 నుండి 4 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుందని, ఆ తర్వాత సీట్ల సర్దుబాట్ల గురించి మాట్లాడుకుంటే తాము బలమైన స్థానంలో ఉంటామని, ఇప్పుడే చర్చలు జరిపితే ప్రాంతీయ పార్టీలు చెప్పినట్లు వినాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నది. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి.కానీ, కాంగ్రెస్ తిరిగి రెండు రాష్ట్రాలకు మించి ప్రభుత్వాలు ఏర్పాటు చేయలేని పక్షంలో సీట్ల కోసం జరిగే బేరసారాలలో వెనుకడుగు వేసే ప్రమాదం లేకపోలేదు. మొదటి నుండి అటు బిజెపి గాని, ఇటు కాంగ్రెస్ గాని ఎన్నికల పొత్తు విషయంలో ‘ఇచ్చి పుచ్చుకొనే’ ధోరణి అవలంబించడం లేదని ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో తమకు గల ప్రాబల్యాన్ని అదనుగా చేసుకొని ప్రాంతీయ పార్టీలను మరింతగా బలహీనం కావించి తమ ప్రాబల్యం పెంచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జాతీయ పార్టీల అహంకార ధోరణుల కారణంగానే పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలం పుంజుకున్నాయి. అందుకనే బిజెపి, కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రాంతీయ పార్టీలు అనుమానంగా చూస్తున్నాయి. శివసేన, అకాలీదళ్, అన్నాడిఎంకే వంటి పార్టీలు బిజెపి నుంచి ఆ కారణంతోనే విడిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు ‘ఇండియా కూటమి’ లో సీట్ల సర్దుబాట్ల గురించి మొత్తం రాష్ట్రాలను ఎ, బి, సి అంటూ మూడు గ్రూపులుగా విభజించారు. ఇప్పటికే సీట్ల సర్దుబాట్లు అమలులో ఉన్న రాష్ట్రాలు ‘ఏ’ గ్రూప్ లోకి వస్తాయి.అవి మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు, జార?ండ్, జమ్మూ అండ్ కశ్మీర్. కాంగ్రెస్ మాత్రమే బలమైన పార్టీగా ఉన్న రాష్ట్రాలు ‘బి’ గ్రూపులోకి వస్తాయి. అవి మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, కర్ణాటక, చత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్. ఇక పొత్తుల గురించి ఒక అవగాహనకు రావాల్సిన రాష్ట్రాలు ‘సి’ గ్రూపులో ఉన్నాయి. అవి, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్. ఈ వర్గీకరణను గమనిస్తే సీట్ల సర్దుబాట్లకు పెద్దగా ఇబ్బందులు కనిపించవు. కేవలం కొంచెం ఉదారంగా వ్యవహరించి బిజెపిని బలహీనం చేయడం పట్ల దృష్టి సారించడమే అవసరమవుతుంది. ముంబైలో జరిగిన కూటమి సమావేశంలో మనం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సీట్ల సర్దుబాటు చేసుకుని, ఒకొక్క సీటులో ఒకే అభ్యర్థిని నిలబెట్టలేని పక్షంలో మన అనైక్యత ప్రధాని మోడీకి ఒక వరంగా మారే ప్రమాదం ఉందని లాలూ ప్రసాద్ యాదవ్ హెచ్చరించారు. ‘ఇండియా కూటమి’లో భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు 2024 లోక్‌సభ ఎన్నికలకు పరిమితం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోంది. కానీ ఇటువంటి ధోరణి ఇతర పార్టీలకు ఆమోదయోగ్యంగా కనిపించడం లేదు.అందుకనే, కాంగ్రెస్ అవకాశవాద ధోరణి అవలంబిస్తున్నట్లు విమర్శలు చెలరేగుతున్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పడిన ‘ఇండియా’ కూటమిలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బయటపడుతున్న విభేదాలు కూటమి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. కూటమి ఏర్పాటు సమయంలో కనిపించిన ఐక్యత ఎన్నికల సమయం వచ్చేసరికి లేదనే దానికి కాంగ్రెస్, –ఎస్‌పిల మధ్య తలెత్తిన విభేదాలే స్పష్టం చేస్తున్నాయి. మరోవంక, నాయకత్వం అంశం సహితం ‘ఇండియా’ కూటమిలో సమస్యలు తలెత్తేందుకు దారితీస్తుంది. కాంగ్రెసేతర నేత కన్వీనర్‌గా ఉండాలని ఒక అవగాహనకు వచ్చారు. కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకున్న నితీశ్ కుమార్ పేరును ముంబైలో ప్రకటిస్తారని అందరూ అనుకున్నారు. అయితే పేరుకు కన్వీనర్ కాకపోయినా మొత్తం వ్యవహారాలు తన కనుసన్నలలో జరగాలని రాహుల్ గాంధీ భావించడం సహితం మిగిలిన నేతలకు మింగుడు పడటం లేదు. అందరినీ సమన్వయ పరచడంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేదా సోనియా గాంధీ కీలక పాత్ర వహించేందుకు భాగస్వామ్య పక్షాలకు అభ్యంతరం ఉండదు. కానీ రాహుల్ గాంధీ విషయంలోనే నితీశ్ కుమార్, శరద్ పవర్, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలకు అభ్యంతరాలు ఉండే అవకాశం ఉంది. ఏదేమైనా అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు ‘ఇండియా’ కూటమిని పక్కకు నెట్టినట్లయింది. అందుకు కాంగ్రెస్ ‘పెద్దన్న’ ధోరణి కారణం అవుతుంది. 2024 ఎన్నికల్లో అవసరమైన సన్నాహాలకు కీలకమైన ఈ మూడు నెలలు వృథా చేయడం ప్రతిపక్షాల ఐక్యతకు విఘాతం కలిగించేందుకు దారితీసే అవకాశం ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ తీరిక లేకుండా వున్నప్పటికీ కన్వీనర్‌ను నియమించినట్లయితే మిగిలిన రాష్ట్రాల్లో పరిస్థితులను చక్కదిద్దుకొనేందుకు అవకాశం ఏర్పడి ఉండెడిది.

## హైకూలు

దారినెవరో
మడతపెట్టినట్టు
మలుపు

లైబ్రరీని చేరిన
ఏకవాక్య మహాకావ్యం
నది

కొంగ ఎగిరెళ్లింది
నీడ
అలల్లో తప్పిపోయింది

గాలివాలులో
ఓడిన గొడుగు
వానకి దోసిలి

నింగి వంతెన మీంచి
నీరవంలోకి నడుస్తూ
సంధ్య

దించేస్కున్న భారాలింకా
బరువై
వృద్ధాశ్రమం

మేస్త్రి వచ్చాడు
అసంపూర్ణ చిత్రం
మళ్లీ ఆరంభం

పచ్చజెండా
రైలు ట్రావెలాగ్లో
మరోవాక్యం మొదలు

అడివంతా
కొమ్మలు కలిపిన
ఉమ్మడి కుటుంబం

తెడ్లు చేసిన గాయాలకు
రాత్రిని పూస్తూ
నది

పట్టాలు పట్టుకుని
వెనక్కి వెళ్తూ
పొగా నీడా

చేపల తొట్టెలా
నింగి
రంగుల పతంగులతో

**గోపరాజు రాధాకృష్ణ**



## రాష్ట్రంలో ఎస్టీలకు ప్రత్యేక స్థానం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి:మండలపరిధిలో,ధర్మవరప్పాడు తండా జెండా చెట్టు సెంటర్ నందు ఆదివారం రాత్రి జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీ సామాజిక వర్గాన్ని అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం కల్పించి వారి హృదయాలలో చిరస్థాయిగానిలిచారన్నారు.నాలుగున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు.టిడిపిప్రభుత్వంలోగిరిజనతండాలను అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప సంక్షేమం అభివృద్ధికి బాటలు వేయకుండా వారి బడ్జెట్ను కూడా వారి అవసరాలకే వాడుకున్నారని తెలిపారు. చంద్రబాబు తండాలను గ్రామ పంచాయతీలుగా మా రుస్తానని ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించారని గు ర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎ న్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చా రని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మ న్ తన్నీరు నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్,చేనేత విభాగం అధ్యక్షులు పెం టి శ్రీనివాస్,మండల సచివాలయల కన్వీనర్ షాబుద్దీ న్,యూత్ అధ్యక్షులు బజారు సాయి,బీసీ విభాగం చాపల వెంకటేశ్వర్లు,మహిళా విభాగ అధ్యక్షురాలు కాసరగడ్డ సీత,మండల మహిళా సమైక్య అధ్యక్షురా లు ధారావతు శ్యామల,మాజీ జెడ్పిటిసి శ్రీరాములు నాయక్,మాజీ ఎంపీటీసీ రవీంద్ర నాయక్,వైఎ స్ఆర్సి పి నాయకులు పాండురంగారావు,బాల్య నాయక్,స క్రు,పండు,బాధ్య నాయక్, సాయిబాబా,నాగులు ,భగ వాన్,తదితర గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం..

## టీడీపీ నేతలు కన్నా లక్ష్మీనారాయణ,డా. చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .అక్టోబర్ 30 (ప్రజాపాలన ప్రతినిధి.): నాలుగున్నర సంవత్సరాల జగన్ రెడ్డి గుడ్డి పాలనలో అరాచకం, అకృత్యాలు, అత్యాచారాలు తప్ప ఇంకేమీ లేదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా. అరవింద బాబు అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామంలో మాజీ మంత్రి,సత్తెనపల్లి ఇన్-ఛార్జ్ కన్నా లక్ష్మీ నారాయణతో కలిసి కళ్ళు తెరిపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం లేదు,ధరల బాదుడు,పన్నుల మోత తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు.కానీ,ల్యాండ్ శాండ్ వైన్ మైన్ గంజాయి డ్రగ్స్ ఎర్రచందనం మాఫియాలతో రాష్ట్రాన్ని సొంతం ఉద్దేసి తాడేపల్లి కొంపలో కట్టలు లెక్కించుకుంటున్నాడని అన్నారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు,రేషన్ సరుకులు దూరం చేసిన జగన్ రెడ్డి పేదల మనిషా అని ప్రశ్నించారు. కుటుంబ పెద్ద దూరమైతే ఆదుకునే చంద్రన్న బీమా,పెళ్లి సమయంలో ఆడబిడ్డకు ఆలంబనగా నిలిచే పెళ్లి కానుకలు రద్దు చేసిన జగన్ రెడ్డి పేదల మనిషా అని ప్రశ్నించారు. బడుగు,బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్య అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన జగన్ రెడ్డిని మించిన పెత్తందారుడు ఎవరైనా ఉన్నారా అన్నారు. ఎయిడెడ్ స్కూల్స్ రద్దు చేసి చదువులు దూరం చేస్తున్న జగన్ రెడ్డి పేదల పక్షమా.. పేదల ద్రోహి అని నిలదీశారు. పేదల కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టించిన ఇళ్లు పంచకుండా పాడుబెడుతున్న జగన్ రెడ్డికి నా ఎస్సీ,నాఎస్టీ,నా బీసీ అనే అర్హత ఉందా అన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో పేదల్ని దోచుకుంటూ,వారి జీవితాలను నాశనం చేస్తున్న జగన్ రెడ్డికి అసలు పేదల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మెరుగైన ఉద్యోగాలు పొందేలా చేసిన చంద్రబాబును అరెస్టు చేయడం పేదలకు ద్రోహం చేయడం కాదా అని నిలదీశారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి దగాపడ్డ పేదలు కొట్టే దెబ్బ రుచి ఎలా ఉంటుందో వచ్చే ఎన్నికల్లో చూపించి తీరుతామని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,బండారుపల్లి విశ్వేశ్వర రావు, కడియాల రమేష్,నల్లపాటి రాము,కడియాల లలిత్,పులిమి రామిరెడ్డి,వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



విజయవాడ అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి నగరంలోకానూరు యార్లగడ్డ గ్రాండ్యార్ లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లాలతెలుగుదేశం - జనసేన సమన్వ య కమిటీ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మరియు ఉమ్మడి కృష్ణ జిల్లా ల తెలుగుదేశం - జనసేనా పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారా యణ రావునెట్టెం శ్రీ రఘురామ్ బండిరెడ్డి రామకృష్ణ మరియు ఉమ్మడి కృష్ణా జిల్లా ముఖ్య నాయకులతో కలిసి తెలుగుదేశం - జనసేన సమన్వయ కమిటీ స మావేశంలో టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యపాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకు లు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన విలేకరులకు తక్షణమే అక్రిడేషన్ మంజూరు చేయాలి

మచిలీపట్నం అక్టోబర్ 30 ప్రజాపాలన: కృష్ణాజిల్లా లో అర్హులైన ప్రతి ఒక్క విలేకరికు తక్షణమే అక్రిడేషన్ మంజూరు చేయాలని ఏపీ ఎంపీఏ రాష్ట్ర కోశాధికారి ఎం శ్రీకాంత్ కలెక్టర్ కోరారు. అర్హత కలిగి మొదటి, రెండు జాబితాలో మంజూరు కానీ అక్రిటేషన్ లను కమిటీనీ సమావేశపరిచి వెంటనే మంజూరు చేయాలని ఏపీ ఎంపీఏ యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ కలెక్టర్ రాజా బాబు కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి అర్హత కలిగిన ప్రతి ఒక్క విలేఖరికి మూడో జాబితాలో అక్రిడేషన్ మంజూరు చేయాలని జిల్లా సమాచార శాఖ అధికారి కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ ఇవ్వాల్సిందిగా కృష్ణాజిల్లా స్పందన కార్యక్రమం లో ఏపీ ఎంపీఏ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ ను కోరారు. ఏపీ ఎంపీఏ రాష్ట్ర నాయకులు చేసిన వినతిని స్పందించిన జాయింట్ కలెక్టర్ జిల్లా విద్యా శాఖకు సర్కులర్ జారీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జర్నలిస్ట్ యూనియన్ లో క్రియాశీలకంగా విలేకరుల సమస్యపై నిత్యం పోరాడుతున్న ఏపీ ఎంపీ నాయకుల వినతిని స్పందించి వెను వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు ఏపీ ఎంపీఏ రాష్ట్ర నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంపీఏ రాష్ట్ర నాయకులు కోకా మహేష్, బత్తుల రామకృష్ణ, జొన్నలగడ్డ సాయి ప్రకాష్, మురాల సుబ్రమణ్యం, అయ్యప్ప, అర్జున, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేరీమాత పండగలు



పెనుగంచిప్రోలు అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలోని వెల్దుర్తిపాడు గ్రామంలో ఆదివా రం రాత్రి సిలువ గిరి విచారణ గురువు రెవ.ఫా.మర్రి ఫిలోమెన్ రాజు మరియు సంఘ కాపరి యేసు రాజు ఆధ్వర్యంలో అక్టోబర్ నెల జపమాల నెల కావటంతో జపమాల మాత పండుగను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా జపమాల మాత ఊరేగింపు కార్యక్ర మంలో గ్రామంలో పురవీధులలో మేరీమాత స్వరూపంతో మేరీ మాత కీ జై అనే పేరును ఉచ్చరిస్తూ ప్రా ర్థనలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ ఫిలోమెన్ రాజు మాట్లాడుతూ అక్టోబర్ మా సం అంటే జపమాల మాసమని ఈ మాసంలో మేరీ మాతకు ప్రార్థన చేస్తే అంతా మంచి జరుగుతుందని కోరికలు తీర్చే తల్లిని ప్రార్థిస్తే ఏ లోటు ఉండదని అవ సరాలు తీరుతాయని ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక పుణ్యక్షేత్రాలలో నేడు ఆమెను కొలవటం జరుగుతుం ది ప్రార్థనలతో ఈ కార్యక్రమని ఘనంగా జరిపించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కా పరి యేసు రాజు, చర్చి పెద్దలు, చర్చి సంఘస్తులు, స భ్యులు, యువకులు పిల్లలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు సోమవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్ర భుత్వ పాలన సాగుతోందని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి రైతులకు అన్ని విధాలుగా అండ గా ఉంటున్నారన్నారు. రైతును ఆదుకోవాలనే ఆలో చనతో పంటకు గిట్టుబాటు ధర అందించే విషయం లో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామన్నారు. రై తులు పండించిన పత్తి పంటను కొనుగోలు కేంద్రంలో నే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు మోసపోవద్ద న్నారు. సీసీఐ కూడా ఇబ్బందులు లేకుండా పత్తి కొ నుగోలు చేయాలని సూచించారు. వైఎస్సార్ రైతు భ రోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ సు న్నా వడ్డీ రాయితీ, పంట నష్టపరిహారం, వైఎస్సార్ యంత్ర సేవ, ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఇ లాంటివి అమలు చేస్తూ జగనన్న రైతుకు అండగా ని లిచారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పా ల్గొన్నారు

## జగన్ రెడ్డి చంద్రబాబు పై కేసులు మానూకో.. రైతన్న లను ఆదుకోఅంటూ నిరసన




చందర్లపాడు అక్టోబర్ 30 ప్రజాపాలన ప్రతినిధి చం ద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ చందర్లపాడులో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్య క్ర మంలో చంద్రబాబు పై అక్రమ కేసులు మానుకోవాల ని, రైతన్నలను ఆదుకోవాలని తెలుగుదేశం శ్రేణులు నినదించారు.నిరసన కార్యక్రమంలో భాగంగా నిరసన కారులు ప్రత్తి పొలాలను సందర్శించి అక్కడ కూడా రై తాంగాన్ని ఆదుకోవాలని తే దే పా శ్రేణులు నిందించా యి. పంటపొలాలు పరిశీలించిన తెలుగు దేశం సీ నియర్ నాయకుడు కోట వీరబాబు పంటలు ఎండిన తీరును చూసి, జగన్ రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు ను నిర్బంధించడం లో చూపుతున్న చొరవ, రైతుల కన్నీ రు తుడవడం లో లేదని, ఒక్క శాసన సభ్యుడు గానీ, మంత్రి గానీ. ముఖ్య మంత్రి గానీ పంట పొలాలు ప రిశీలించి రైతులను ఆదుకోవడంలో చూపలేదని ఆ యన విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, రైతు నాయకులు దుద్దు కురి శ్రీను, పాపాలు మాధవ, సూరిబాబు,గుత్తా కోటే శ్వరరావు నూకయ్య, సైదా,గాలి రాంబాబు ,ప్రసాద్, చిన్న స్వామి, రవీంద్ర, రమేష్,పోపురి శ్రీను,ఇస్మా యి ల్, లాల్ అహమ్మద్,మిక్కిలినేని ప్రసాద్, అరిగెల పూ ర్ణ,అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలపై జరిగిన దాడులను వెంటనే పరిష్కరించాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 30 ( ప్రజా పాలన ప్రతినిధి.) పల్నాడు జిల్లాలో మాదిగలపై జరిగిన దాడులను వెంటనే పరిష్కరించాలని దాడి చేసిన వారిని వెంటనే న్యాయపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు సోమవారం పల్నాడు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రవి శంకర్ రెడ్డి కలిసి మాట్లాడారు. ఎస్పీని గౌరవ ప్రదంగా కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ,పల్నాడు జిల్లా యస్సి ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ మెంబెర్ కోట సుబ్బు మాదిగ ఎస్పీని కలిసి మాదిరపై జరుగుతున్న దాడులను వివరించారు. మాదిగ న్యాయం చేయాలని జిల్లాలో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎస్పీ విని కలిసిన వారు ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కలవడం జరిగింది పల్నాడు జిల్లా లో మాదిగ జాతి కి సంబంధించిన పలు కేసులు విషయాలు గురించి ఎస్పీతోతో చర్చించడం జరిగింది .



















## శ్రీ దత్తగిరి నారాయణ తపోవన ఆశ్రమానికి పూర్వ విద్యార్థులు మసూర బియ్యం ప్యాకెట్లు పంపిణీ



చిట్వేలి ప్రజాపాలన ప్రతినిధి : మండల పరిధిలోని చిట్వేలి నుండి రాపూర్ వెళ్లే తిమ్మాయపాలెం క్రాస్ నందు శ్రీశ్రీశ్రీ దత్తగిరి నారాయణ తపోవన ఆశ్రమం అభయ ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉన్నటువంటి వృద్ధులకు 2002-2003 లో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఆశ్రమంలోని వృద్ధులకు130 కేజీల మసూర బియ్యాన్ని ఆదివారం వారికి అందజేశారు అలాగే ఆ విద్యార్థులు మాట్లాడుతూ జరగబోయే మున్ముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగిస్తామని అలాగే ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ ముందుంటామని ఆ పూర్వ విద్యార్థులు తెలిపారు వారికి సాయం చేసిన వారు గారపాటి లక్ష్మీదేవి,ఆత్మారెడ్డి,చంద్రశేఖర్,శివ, వెంకీ, కేదర్ రవి, చంగల్ రాయుడు, వీరు సాయం చేసినట్లు ఆశ్రమం వారు తెలిపారు ఆశ్రమం ధర్మకర్త నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ ఆశ్రమానికి సహాయం అందించడం నాకు ఎంతో సంతృప్తిని కలిగించిందని మీరు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారు తెలియజేశారు.

## వారధి ట్రస్ట్ ద్వారా పసుపులేటి గోవింద్ వితరణతో తలసేమియా బాధిత చిన్నారికి ఆర్థికసాయం



ఏలూరు జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి : జంగారెడ్డిగూడెం పట్టణ నాల్గవ వార్డ్ ఇందిరానగర్ కాలనీ లోని వారధి ట్రస్ట్ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ వ్యవస్థాపకులు వలవల తాతాజీ సారధ్యంలో మిత్రులు మరియు దాతల తోడ్పాటుతో తమ వంతు సమాజానికి నిరంతరాయంగా అందిస్తున్న సేవలో భాగంగా సోమవారం ఉదయం స్థానిక 26వవార్డుకు చెందిన పోలకంపల్లి మంగ కుమారుడు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వరుణ్ కుమార్ కు వారధి ట్రస్ట్ ద్వారా పసుపులేటి గోవింద్,దివ్యచంద్రికల కుమారుడు దేవాన్ష్ మూడవ జన్మదిన సందర్భంగా గోవింద్ వితరణతో పౌష్టికాహారం మరియు ఆరువేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.పట్టణ 26 వ వార్డ్ లోని వరుణ్ కుమార్ ఇంటి వద్ద వలవల తాతాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మరియు వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుత రామయ్య (అచ్చిరాజు), సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్, తలసేమియా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ కంబాల జ్యోతి, తదితరుల సమక్షంలో దాత గోవింద్ నుండి వరుణ్ కుమార్ ఆర్థికసాయం అందుకున్నారు. వలవల తాతాజీ మాట్లాడుతూ సేవ చేయాలన్న తమ తలంపుకు స్నేహితులు,దాతలు అండగా నిలవబట్టే వారధి ట్రస్ట్ ద్వారా తమ వంతు సేవను అందించగలుగుతున్నామని,తమ కుమారుడు జన్మదిన సందర్భంగా సేవాకార్యక్రమం నిర్వహించాలని పసుపులేటి గోవింద్,దివ్యచంద్రిక తలచి ఈరోజు దాతగా నిలవడం ఆదర్శమని వారికి వారధి ట్రస్ట్ నుండి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిటికెల అచ్యుత రామయ్య (అచ్చిరాజు ) వారధి ట్రస్ట్ గత ఆరు సంవత్సరాలుగా చేస్తున్న కృషి అభినందనీయమని,తాతాజీ స్ఫూర్తిని కొనియాడారు.వరుణ్ కుమార్ కు ప్రభుత్వం నుండి వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతీ నెలా పదివేలు అందిస్తున్నామని తెలిపారు. వరుణ్ కుమార్ కుటుంబసభ్యులు వారధి ట్రస్ట్ కు,తాతాజీ కి,దాత గోవింద్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మద్దిపాటి శ్రీను, నౌడు అశోక్, చింతకాయల అచ్చిరాజు,నౌడు శివ,బయ్యపురెడ్డి శ్రీను, భీమిరెడ్డిరాజు తదితరులు పాల్గొన్నారు.

## దారపనేని ని పరామర్శించిన బుద్ధా వెంకన్న



కనిగిరి : ప్రజాపాలన ప్రతినిధి :కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ను సోమవారం హైదరాబాదులోని నిహారిక ఇంటర్ లేక్ నందు తెలుగుదేశం ఉత్తరాంధ్ర నియోజకవర్గాల ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పరామర్శించారు. దారపనేని ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని సిటిజన్ కార్పొరేట్ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో హైదరాబాదులోని స్వగృహానికి చేరారన్న విషయం తెలుసుకున్న బుద్ధా వెంకన్న దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ విడనాడాలని ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని బుద్ధా వెంకన్న కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని ఆదర్శంగా తీసుకొని, నిర్లక్ష్యంగా ఉండకుండా ఆరోగ్యకరమైన ఆహార నియమాలు పాటిస్తూ ఉండాలని దారపనేనికి బుద్ధా వెంకన్న తెలిపారు. పామూరు మండలం తిర గళ్ళదిన్నె మాజీ సర్పంచ్ మల్లె బోయిన గురుబ్రహ్మం, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలజాల ప్రసాదు దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## జగన్ కళ్ళు తెరిపిద్దాం..



ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి గుడ్డి ప్రభుత్వం అందిస్తున్న చీకటి పాలన అంతమై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా రంజకమైన ప్రశాంతతను తిరిగి నెలకొల్పడానికి జగన్మోహన్ రెడ్డి కళ్ళు తెరిపిద్దాం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల రాజ్యాంగ వ్యవస్థలను నియంత్రిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క దమన నీతికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలలో భాగంగా నిజాన్ని గెలిపించడానికి జగన్మోహన్ రెడ్డి 'కళ్ళు తెరిపిద్దాం' అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు స్థానిక జయరాం వీధిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కళ్ళకు గంతలు కట్టుకొని నిజం గెలవాలని నినాదాలు చేశారు.తనకు ప్రత్యర్థులే ఉండకూడదనే దురాశతో దాడులు దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టివేస్తున్న జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పి, అతని కళ్ళు తెరిపించడానికి యావత్ తెలుగు ప్రజలు కంకణబద్ధులు కావాలని దశరథాచారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాశ్ నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి.నారాయణ, మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, వంశీకృష్ణ, రామచంద్రయ్య, గంగనపల్లి రమేష్, కంభంపాటి గిరిబాబు, చెంబేటి బాలయ్య, డి.శివ, మైనారిటీ విభాగం నాయకులు అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడులో విచ్చలవిడిగా మట్టి మాఫియా

**ప్రశ్నించిన వారిపై దాడులు**

**అడ్డు అదుపు లేని అధికార పార్టీ నాయకుల ఆగడాలు**



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి :నియోజకవర్గ పరిధిలో మట్టి మాఫియా రెచ్చ పోతోంది అవకాశాలే హద్దుగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు . మామూళ్ల మత్తులో మునిగితేలుతున్న అధికారులు తమ మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకుని కోవాలోకి వెళ్ళిపోతున్నారు . ఇదే అదునుగా భావించిన కొంతమంది అధికార పార్టీ పేరు చెప్పుకుంటూ( మట్టి మాఫియా ) విచ్చలవిడిగా గ్రావెల్ విక్రయాలు కొనసాగిస్తున్నారు . అధికార పార్టీ పేరు చెప్పడంతో అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు . నియోజకవర్గానికి అనుబంధమైన తొట్టంబేడు మండలంలోని గుండేలు గుంట , శివనాదపాలెం పంచాయతీ పరిధితో పాటు మండలంలోని అనేక పంచాయతీల్లో ఈ మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకీ సృతిమించుతున్నాయి . తద్వారా పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతున్నా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయం . దీంతో అధికార పార్టీని అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా కొంతమంది దుర్వినియోగానికి పాల్పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతొంది . ఈ కోణంలోనే ఇటీవల ఓ దళిత వ్యక్తిపై అధికార పార్టీలోని దళిత సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు దళిత యువకులు దాడి చేసినా స్థానిక శాసనసభ్యుని దృష్టికి తీసుకు వెళ్లకుండా కట్టడి చేశారు . ఇలాంటి సంఘటనలు కోకొల్లలు నియోజకవర్గంలో జరుగుతున్నాయి . ఈ కారణంగా స్థానిక శాసనసభ్యునికి దళిత సామాజిక వర్గం లోని ఓటు బ్యాంకు దూరమవుతోంది. ఇటు అధికారులు అటు స్థానిక పార్టీ నాయకుల నిర్వహణ కారణంగా పార్టీకి తీవ్ర అన్యాయం జరుగుతోంది . ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .

## ఉపాధ్యాయులను వేధించడం తగదు

### ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్. శ్రావణకుమార్




కడప,ప్రజాపాలన ప్రతినిధి : బయోమెట్రిక్, ఫేషియల్ అటెండెన్స్ పేరుతో ఉపాధ్యాయులను వేధించడం తగదని, గ్రేస్ పీరియడ్ తీసేయడం సకాలంలో వేయులేదనే సాకుతో మెమోలు పంపించడం, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం, 9.30 లోపు విద్యార్థుల హాజరు తీసుకోవాలని చెప్పడం తగదని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. శ్రావణ్ కుమార్ అన్నారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పోగుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జిపిఎస్ విధానం, సిపిఎస్ విధానం కంటే అధ్వాన్నమైనదని, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎస్ చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వం 11వ పిఆర్సి బకాయిలు, కరువు బత్యం బకాయిలను ఇంతవరకు విడుదల చేయకపోవడం శోచనీయమని వెంటనే విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఎస్. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జి. ఐ ఎస్.టేబుల్ విడుదల చేసి రెండు సంవత్సరములు కావస్తుందని వెంటనే నూతన టేబుల్ విడుదల చేయాలని కోరారు. జిల్లా పర్యటన కార్యకర్త జీవి సత్యనారాయణ మాట్లాడుతూ సెప్టెంబర్ లో ఆన్లైన్ చేస్తామన్న ఏపీ జి ఎల్ ఐ ఇంతవరకు చేయలేదని, లోన్లు పెట్టుకున్న వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే సంపాదితసెలవు నగదు మంజూరులో జాప్యాన్ని నివారించాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టి ల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు చేయాలని, వారికి మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆపస్ ఆశయాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర సంఘాల నాయకులైన దేవిరెడ్డి కొండారెడ్డి, యస్.అర్.వి. జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం లో చేరడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు సుబ్బరాయుడు ఎరుకల రెడ్డి జిల్లా బాధ్యులు బాల నాయుడు, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, చంద్రమోహన్ మరియు అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాకాలలో వైసీపీ నేత ఇంట విషాదం..



పాకాల ప్రజాపాలన ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మునగల కాముడు ఇంట విషాదం నెలకొంది. పాకాల పంచాయతీ గుట్టకింద ఇండ్లులో నివాసముంటున్న కాముడు తండ్రి బాలరాజు ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆదివారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నంగా కపిల్ రెడ్డి, అయానందా, సుధాకర్, శేఖర్, సెంథిల్ మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు

## ఢిల్లీకి ఎస్వీఎల్ఎన్ఎస్ విద్యార్థులు ఎంపిక




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 30 :ఈనెల 30, 31వ తేదీలలో ఢిల్లీలో జరిగే ,"నా మట్టి నా దేశం" జాతీయస్థాయి కార్యక్రమానికి, ఎస్ వి ఎల్ ఎం ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ మంజుల గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు .నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ గ్రామాలలో సేకరించిన మట్టిని ఢిల్లీలో అమృత కలశం లో నింపుతారు. ఈ కార్యక్రమం లో యూత్ ఆఫీసర్ జి మహేశ్వర రావు గారు మరియు కళాశాల ఆంగ్ల అధ్యా పకులు వెంకటరావుగారు మరి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ సహాయంతో కిడ్నాప్ కు గురి అయిన 10 నెలల చిన్నారిని వెంటనే వారి తల్లితండ్రుల వద్దకు చేర్చిన నగర పోలీసులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 30: విశాఖ జిల్లా తూర్పు నియజకవర్గంలో నిన్న ఉదయం సుమారు 05 గంటల సమయంలో బైపల్లి నీలాద్రి అనే ఆటో డ్రైవర్ ఆర్క్ బీచ్ లో వాకింగ్ చేస్తుండగా 10 నెలల చిన్నారి ముగ్గురు వ్యక్తుల వద్ద ఏడుస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో, సదరు ఆటో డ్రైవర్ కు వారిపై అనుమానం వచ్చి వారిని ఆరా తీయగా, చిన్నారిని వదిలి ముగ్గురు పరిగెత్తడంతో అందులో ఒక వ్యక్తిని ఆటో డ్రైవర్ పట్టుకొని చిన్నారితో పాటు ఆ వ్యక్తిని మహారాణి పేట పోలీసు స్టేషన్ కు అప్పగించడం జరిగింది. ఆ సమయంలో నైట్ రౌండ్స్ ముగించుకొని స్టేషన్ కు చేరుకున్న ఎస్.ఐ లక్ష్మి గారు వెంటనే చిన్నారి ని తీసుకొని ఆర్.కే బీచ్ వద్దకు వెళ్ళగా చుట్టుప్రక్కల చిన్నారి తల్లితండ్రుల కోసం గాలించగా, పాప కోసం వెతుకుతున్న వారి తల్లితండ్రులు కనిపించడంతో వారికి అప్పగించారు. అనంతరం కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని విచారించగా, వారు మొత్తం ముగ్గురనీ , రెండు రోజులు క్రిందటే విజయవాడ నుంచి విశాఖపట్నం వచ్చాం అని విచారణలో తెలిపాడు. ఆ సమయంలో ఆర్క్ బీచ్ వద్ద యాచకులైన ఒక కుటుంబాన్ని చూసి వారి 10 నెలల చిన్నారిని కిడ్నాప్ చేయాలనే ఉద్దేశంతో రెండు రోజులు పాటు వారిని గమనిస్తూ, అప్పటికే రెండు సార్లు ప్రయత్నించి, చివరిగా నిన్న తెల్లవారుజామున కిడ్నాప్ చేసి నోవేటల్ వైపు తీసుకువెళ్తున్న సమయంలో ఆటో డ్రైవర్ వారిని అపి గట్టిగా ప్రశ్నించడంతో అక్కడ నుంచి పరారు అయినట్లు తెలిపాడు. అనంతరం మిగిలిన ఇద్దరి కోసం ముమ్మరముగా గాలించిన నగర పోలీసులు మరొక వ్యక్తిని నిన్న మధ్యాహ్నం అదుపులోకి తీసుకోవడం జరిగినది, మరొక వ్యక్తి కోసం విస్తృతంగా గాలిస్తున్న నగర పోలీసులు. చిన్నారిని కాపాడి తిరిగి తన తల్లదండ్రుల వద్దకు చేర్చిన ఆటో డ్రైవర్ బైపిల్లి నీలాద్రి గారిని నగర పోలీసు కమిషనర్ డా. ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., గారు తన కార్యాలయానికి పిలిచి అభినందించి, క్యాష్ రివార్డ్ మరియు మెమెంటో ఇవ్వడం జరిగినది.

## గుదిబండలా వైసీపీ ప్రభుత్వ తీరు

**పేద విద్యార్థులకు అన్యాయం**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఇంజనీరింగ్ విద్యనభ్యసించాలనుకున్న విద్యార్థుల కు రాష్ట్ర ప్రభుత్వ తీరు గుదిబండలా మారింది. ఒక్క అనంతపురం జేఎన్టీయూ పరిధిలోనే 40 శాతం సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. వాటిని తృతీయ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయకుండా స్పాట్ అడ్మిషన్స్ పేరుతో విద్యార్థులపై ఆర్థిక భారాన్ని మోపుతుంది.అడ్మిషన్స్ డేటా వివరాలు సేకరించి కాళీ సీట్లతో కళాశాల ద్వారా వ్యాపారం చేయించాలని చూస్తుంది, విద్యార్థుల పట్ల వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా అలసత్వం ప్రదర్శిస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో కౌన్సిలింగ్ చేపట్టి, సకాలంలో ప్రవేశాలు కల్పించిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఐదు నెలలు అయినా కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయడం లేదు. మూడు దపాలు నిర్వహించాల్సిన కౌన్సిలింగ్ ప్రక్రియను రెండుసార్లే నిర్వహించి చేతులెత్తేసింది. త్వరి తగతిన తృతీయ కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి. ఆ దిశగా జేఎన్టీయూ యాజమాన్యం చొరవ చూపాల్సిన అవసరం ఉంది,లేని పక్షంలో జేఎన్టీయూ కళాశాల ఆవరణం లో పీ.డీ.ఎస్.యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామనీ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఈ వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమం లో కణేకల్ మండలం అధ్యక్షులు : కిషోర్, కోశాధికారి మహీంద్రా,పీ.డీ.ఎస్.యూ నాయకులు ఆనంద్,గంగరాజు,యోగి, కృష్ణ పాల్గొన్నారు,

## జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పట్టిసం లో ప్రత్యేక పూజలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: పోలవరం మండలం పట్టిసీమ గ్రామంలో ఉత్తర కాశీ దేవస్థానంగా ప్రసిద్ది గాంచిన, గోదావరి నది మధ్యన ఉన్న భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి , అలాగే కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా డాక్టర్ శ్రీమతి తానేటి వనిత,అలాగే జగనన్న కోరిక మేరకు 175 స్థానాలలో 2024 ఎలక్షన్ లో విజయం సాధించాలి అని కోరుతూ ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు%ు%రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోటరామకృష్ణ, పెద్దేవం గ్రామ సర్పంచ్ తీగిరిపల్లి వెంకటరావు,పాల్గొన్నారు.

## జనసేన నుండి వైసీపీలోకి చేరికలు



సత్తెనపల్లి : ప్రజాపాలన:వైయస్సార్ సిపి లో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం, గుర్తింపు లభిస్తుందని, ఎన్నికల సమయంలో జనసేన నుంచి వైయస్సార్సీపీలోకి చేరికలు పార్టీ శ్రేణులకు ప్రోత్సాహన్నిస్తాయని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం పట్టణంలో నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు ఆధ్వర్యంలో జనసేన నేత రాయుడు బాలకృష్ణ, ఆయన మిత్రబృందం అధికార పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ ఎన్నికలకు సమయంలో ప్రతిపక్ష పార్టీ నుండి యువత, నాయకులు వైసీపీలో చేరటం ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న ఆదరణకు నిదర్శనమన్నారు. రాయుడు బాలకృష్ణకు, ఆయన మిత్రులకు అభినందనలు తెలియజేసి, పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక నాయకులతో కలిసి పనిచేసి, పార్టీ అభివృద్ధికి, విజయానికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ ఆకుల రమేష్, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, తోట లక్ష్మీనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## తెదేపా జనసేన సమన్వయ కమిటీ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




విజయవాడ అక్టోబర్ 30 ప్రజా పాలన ప్రతినిధి న గరంలోని కానూరు యార్లగడ్డ గ్రాండ్యూర్ లో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లాలతెలుగుదేశం – జనసేన సమన్వ య కమిటిసమావేశంలో నందిగామనియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ జనసేన తెదేపా ఉమ్మడి కా ర్యాచరణ ఎలా పని చేయాలి అనే విషయాలపై చ ర్చించినట్లు తెలిపారు

## రైతు ఆర్థికంగా స్థిరపడటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**

**రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జీ ల చేయూత ప్రశంసనీయం**



చీరాల, అక్టోబర్ 30, ప్రజాపాలన : రైతు ఆర్థికంగా స్థిరపడటమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని, రైతాంగ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కర ణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ ఇన్చార్జీ కరణం వెంకటేష్ ల చేయూత ప్రశంసనీయమని,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు. చీరాల మండలం, గవినివారిపాలెం పంచాయతీలోని, పుల్లాయిపాలెం, లింగాపురం గ్రామాలలో సాగు చేసిన వరి పొలాలను, ఆర్బికె అధికారులతో కలిసి, చైర్మన్ రమణా రెడ్డి పరిశీలించారు. మూగ, చెవిటి స్కూల్ దగ్గర గల,పేర్లీ డ్రైన్పై నిర్మించిన, ఎత్తిపోతల పంపిం గ్ స్కీం కింద సాగు అవుతున్న నక్కలవారిపాలెం, దేవినూతల పంచాయతీ ల్లో, పుల్లాయపాలెం, లింగాపురం గ్రామాల లో, సుమారుగా 800 ఎకరాలు వరిసాగు అయ్యిందని, నీరు సక్రమంగా అందుతుందని, రైతులు సంతోషంగా ఉన్నారని, చైర్మన్ రమణా రెడ్డి తెలిపారు. పైర్లు కూ డా బాగానే ఉన్నాయని, పైర్లను ఆశించు దోమ నివారణ, పురుగు నివారణ, తెగులు నివారణ కు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు, ఆర్ బి కె అధికారులు, పలు సలహాలు, సూచనలు అందజేశారన్నారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, ఆర్.బి.కె. వివిఎ ఆదర్శ, రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై సెమినార్



చీరాల, అక్టోబర్ 30, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, రామకృష్ణ సేవా సమితి ల సంయు క్త ఆధ్వర్యంలో, కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బి.టెక్ విద్యార్థులకు ''వ్యక్తిత్వ వికాసం '' అనే అంశం పై సెమినార్ నిర్వహిం చారని, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణమూర్తి తెలిపారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి, చదువుతో పాటు వ్యక్తిత్వ విలు వలు, సేవాతత్వం కలిగి ఉండాలని,విద్యార్థులనుద్దేశించి కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు అన్నారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వామి అర్చనానంద, విజయనగరం మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతున్న సమయంలోనే, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, అలాంటి విద్యార్థులు, సమాజంలో ఎటువంటి కష్టాన్నైనా సమర్ధవంతంగా ఎదుర్కోగలరని బోధించారు. మనస్సును ఎలా అదుపులో ఉంచుకోవాలో తెలిసిన వ్యక్తి, సమాజంలో ఉన్నతస్థాయిలో ఉంటాడన్నారు. ప్రతివ్యక్తిలో అనంతమైన శక్తి, ప్రతిభ, సామర్థ్యం దాగి ఉన్నాయని,వాటిని ధృడసంకల్పంతో వెలికి తీసినట్లైతే, వారు అనుకున్న దానిని సాధించగలరని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చెప్పిన పలు సూక్తులను, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రబోధించారు. కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ వేణుగోపాలరావు మాట్లాడుతూ, ఇటువంటి సెమినార్లు, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడతాయన్నారు. ముఖ్యఅతిథి స్వామి అర్చనానందను, కళాశాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. సదస్సులో ఇ.సి.ఇ.విభాగాధిపతి డాక్టర్ కె.జగదీష్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక చేయూత



చీరాల, అక్టోబర్ 30, ప్రజాపాలన : ఇంటర్మీడియట్ చదువుతున్న పేద విద్యార్థిని సంయుక్తకు, విద్యను కొనసాగించేందుకు, వైయస్సార్సీపి డాక్టర్స్ వింగ్ సెక్రటరీ, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరం చైర్మన్, ప్రేమహాస్పిటల్ అధినేత, ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఐ.బాబూరావు, రు.10వేల ఆర్థిక చేయూతను అందజేశారు.చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, నిరంతరం శ్రమిస్తున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి, వైఎస్ఆర్సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, పేద విద్యార్థినికి ఆర్థికచేయూతను అందించినట్లు, డాక్టర్ బాబూరావు తెలిపారు. ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలి అన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## గుణదల మాత ఊరేగింపును విజయవంతం చేయాండి: ఫాదర్ గుజ్జుల మైఖేల్



గుడివాడ : గుణదల మాత 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31వ తేదిన కార్మెల్ మాత దేవాలయం నుండి గుణదల మాత తేరును పట్టణంలో ఊరేగింపును విజయవంతం చేయాలని మౌంట్ కార్మెల్ మాత దేవాలయం ఫాదర్ గుజ్జుల మైఖేల్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ మాత(ఆర్.సి.ఎం)దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుణదల లూర్ధుమాత దేవలయం ఏర్పాడి శత వంసతాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. 100 సంవత్సరాలుగా మరియ్యతల్లిని దేశవ్యాప్తాంగా కోనియాడడం జరిగుతుందన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 9,10,11 తేదిలలో విజయవాడలోని గుణదల మాత ఉత్సవాలు 100 సంవత్సరాల నుండి భక్తులకు అడిగిన వాటిని దయచేసుందని క్రైస్తవ విశ్వసుల నమ్మకమన్నారు. అలాంటి మరియ్యతల్లి మన గుడివాడలో మంగళవారం స్థానిక దేవలయంలో ఉదయం 9గం॥ల నుండి గుణదల లూర్ధుమాత స్వరూపం అందుబాటులో ఉంటుందన్నారు. సాయంత్రం 4గం॥ల నుండి ఏలూరురోడ్డు నుండి నెహ్రుచౌక్ వరకు మరియ్యమాత స్వరూపని ఊరేగించడం జరుగుతుందన్నారు. క్రైస్తవ విశ్వాసులు, తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొని మరియతల్లి దీవెనలు పొందలన్నారు.

## ఘనంగా ఫాస్టర్ కృపాదానం 75వ జన్మదినోత్సవేడుకలు



గుడివాడ : దేవుని సేవలో గత 45సం॥ల నుండి ఎంతో మందిని దేవుని మార్గంలో నడిపిస్తున్న దైవ సేవకులు ఏరికిపాటి దైవకృపాదానం 75వ పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని పాస్టర్ ఫ్రైయిర్ ఫెలోషిప్ రాష్ట్ర అధ్యక్షులు జి.శ్యామ్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక టిచర్స్ కాలానీలోని హెూసన్నా చర్చిలో పాస్టర్ ఇడి కృపాదానం 75వ పుట్టినరోజు సందర్భంగా చర్చి సభ్యులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనతరం పాస్టర్లు జి.శామ్‌బాబు, కరుణకార్,ఏలిషా,శ్రీనివాస్, థియో ఫ్లస్ రాజులు కృపాదానంకు పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ కృపాదానం మాట్లాడుతూ గత 45 సం॥లుగా ఏలూరు, భీమవరం, దండిగనపూడి, పామర్రు, పుట్టగుంటలలో దేవాలయలు ఏర్పాటు చేయాడం జరిగిందన్నారు. దేవజనులు పాస్టర్ ఏనన్నతో కలసి కవిరాజకళామందిరంలో 10సం॥లు అల్ నైట్ పార్దనలు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం సుభీక్షంగా ఉండలని, ప్రతి ఒక్కరికి శాంతి సమాదనాలు కలగలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏరికిపాటి రత్నకార్, స్టాన్‌లీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 36వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష



గుడివాడ : స్థానిక 36వ వార్డులోని బిసి సంక్షేమ వేల్‌పేర్ హాస్టల్‌లో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీనులు పాల్గొని వైద్య శిభిరాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది,వాలంట్రీలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలలో శ్రీ విద్యా భారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



చీరాల, అక్టోబర్ 30, ప్రజాపాలన : ఈ నెల 29వ తేదీన ఆదివారం జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ఆధ్వర్యంలో, మంగళగిరిలో జరిగిన 8వ జాతీయ కరాటే పోటీల్లో, చీరాల మండలం ఈపూరుపాలెం శ్రీ విద్యాభారతీ స్మార్ట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన, ఆరు వందల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఈపూరుపాలెం శ్రీ విద్యాభారతీ స్మార్ట్ స్కూల్ కు చెందిన జి.భవ్యశ్రీ, టి.వినమ్రత లక్ష్మి, ఎస్కే.నాగుల్ జాను అనే ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకం సాధించగా, ఏ.వెంకట సాయి ఝాన్సీ కాంస్య పత కం సాధించారు. ఈ ఘనవిజయానికి కారణమైన విద్యార్థులని, శిక్షణ అందించిన కరాటే మాస్టర్ టి. మోహన్ కృష్ణని, శ్రీ విద్యాభారతి స్మార్ట్ స్కూల్ కరస్పాండెంట్ మళ్ళా వాసవీచంద్రిక, విజయ కృష్ణలు అభినందించారు.

## ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరిద్దాం: అంబటి



రాజుపాలెం : ప్రజాపాలన ప్రతినిధి: మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు అందరూ గ్రామాలకు వెళ్ళండి, గత నాలుగున్నరలు ఏళ్లుగా ప్రజలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ అభివృద్ధిని అవగాహన కల్పించండి, ప్రజల మనసులను ఒప్పించండి... జగనే ఎందుకు కావాలో వారికి తెలియజెప్పండని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలో జరిగిన "వై ఏపీ నీడ్స్ జగన్ " కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వేపూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడో, ఇటలీలో ఉన్న పవన్ కళ్యాణో ఎందుకు ముఖ్యమంత్రి కాకూడదు ...మళ్ళీ ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలో, జగన్ వస్తే సంక్షేమం ఎలా మళ్లీ కొనసాగిస్తాడో ప్రజలకు మనం తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో జగన్ పట్ల స్పష్టమైన అవగాహన, ఆదరణ ఉందని దాన్ని మనం చైతన్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ పార్టీకి లేని సైన్యం మనకు ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు,బ్సచివాలయ కన్వీనర్లు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా ప్రజల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమానికి దిగ్విజయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవంబర్ 9వ తేదీ నుంచి ప్రకటించిన షెడ్యూల్ వారీగా కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి సచివాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆ రోజు సాయంత్రం ఎంపిక చేసిన సచివాలయానికి మండల స్థాయి నాయకులందరూ వెళ్లి అప్పటికే అక్కడ మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఏర్పాటు చేసిన సంక్షేమాభివృద్ధి బోర్డులను ఆవిష్కరించి ప్రదర్శించి లబ్ధిదారులకు వివరిస్తామన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో స్థానికులతో మవేశమవడం ,భోజనాలు, రాత్రి బస ఉంటుందన్నారు. మరుసటి రోజు ఉదయం సచివాలయ పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో వైఎస్ఆర్సిపి జండా ఆవిష్కరణ, అనంతరం మండల స్థాయి నాయకులు స్థానికులతో కలిసి ఇంటింటికి వెళ్లి పార్టీ అందించే సమాచారాన్ని తెలియజెప్పడం ఉంటుందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నియోజకవర్గంలో సమర్ధవంతంగా, ప్రతిష్టాత్మకంగా జరిగేలా మీకు అవగాహన కల్పించేదుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నా యన్నారు.

బడుగు ,బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందన్నారు . కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యురాలు దొంతి రెడ్డి సునీత రెడ్డి ,బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి, జెసిఎస్ ఇన్చార్జి పులిబండ్ల అశోక్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు



## ఐకాన్ స్టార్ తో దీపికా పదుకోణె ?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఆల్ రెడీ తన కొత్త ప్రాజెక్ట్ ను అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 2024 ఏప్రిల్ నుంచి స్టార్ట్ అవుతుందని ఇప్పటికే వార్తలు వినిపించాయి. ఐతే, తాజాగా ఈ సినిమాలోని హీరోయిన్ పై ఓ ఇంట్రెస్టింగ్ రూమర్ వినిపిస్తోంది. బాలీవుడ్ క్రేజీ బ్యూటీ దీపికా పదుకోణె ను హీరోయిన్ గా తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకోణె ఇండియాలోనే నెంబర్ వన్ హీరోయిన్. అలాంటి హీరోయిన్ బన్నీ సరసన స్టెప్స్ వేస్తే అదిరిపోతుంది. అన్నట్టు సెకండ్ హీరోయిన్ గా పూజా హెగ్డేని ఈ సినిమాలో తీసుకోబోతున్నారట. పూజాని తీసుకుంటే.. అల వైకుంఠపురములో కాంబినేషన్ మళ్ళీ రిపీట్ అయినట్టే. ఇక జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, మరియు అల వైకుంఠపురములో వంటి సూపర్ హిట్‌ల తర్వాత, అల్లు అర్జున్ – త్రివిక్రమ్ మరోసారి జత కట్టినట్టు అయ్యింది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ మరియు గీతా ఆర్ట్స్ కలిసి ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాకి సంగీత దర్శకుడు థమన్ సంగీతం అదించబోతున్నాడు. ప్రస్తుతం బన్నీ పుష్ప 2 షూట్ లో బిజీగా ఉన్నాడు.

## రవితేజ సరసన రాశి ఖన్నా ?



మాస్ మహారాజా రవితేజ హీరోగా డాన్ శ్రీను, బలుపు, క్రాక్ వంటి సక్సెస్ ఫుల్ సినిమాలు తీసి మంచి హిట్స్ అందించిన గోపీచంద్ మలినేనితో రవితేజతో మరొక మూవీ చేయడానికి సిద్ధం అయిన సంగతి తెలిసిందే. కాగా ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గురించి ఇప్పుడు ఓ సరికొత్త రూమర్ వైరల్ అవుతుంది. రవితేజకి జోడీగా రాశి ఖన్నాను ఈ చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటిస్తుందట. ఇప్పటివరకు ఈ వార్త పై అధికారక ప్రకటన అయితే రాలేదు. మరి హిట్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో రాశి ఖన్నా నటిస్తోందో లేదో చూడాలి.ఇక ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క పూర్తి వివరాల అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నట్లు తెలుస్తోంది. అలాగే రవితేజ, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో మరొక మూవీ ఈగిల్ ను కూడా చేస్తున్నారు. ఈ మూవీ రానున్న 2024 సంక్రాంతి కానుకగా విడుదల కానుందని తెలుస్తోంది.



### తప్పుడు రాతలు అంటూ ..

## ఖండించిన సీనియర్ నటి ప్రగతి



ట్రెండ్ ని అనుసరించి కెరీర్ పరంగా దూసుకెళ్లడమెలానో నటి ప్రగతిని చూసి నేర్చుకోవాలి. నేటితరంలో తీవ్రమైన పోటీని ఎదుర్కొనేందుకు ప్రగతి ఎన్నో సాహసాలు చేస్తుంటారు. నటిగా తన అందం ఫిట్నెస్‌ని కాపాడుకునేందుకు ఆమె చేయని ప్రయత్నం లేదు. జిమ్ యోగా అంటూ తన అధిక బరువును తగ్గించి ఇటీవల స్లిమ్ అయ్యారు. ప్రగతి రెగ్యులర్ ఫిట్ నెస్ వీడియోలు, డ్యాన్సింగ్ వీడియోలు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఒక ఆర్టిస్ట్ ఎదగాలంటే ఎలాంటి ఫ్లెక్సిబిలిటీ అవసరం అన్నది ఔత్సాహిక నటీమణులు ప్రగతిని చూసి నేర్వాలి. అయితే ఇప్పుడు ఈ సీనియర్ నటీమణిపై ఊహించని కథనాలు మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రగతి ఒక నిర్మాతను పెళ్లి చేసుకోబోతున్నట్లు కథనాలు వచ్చాయి. అయితే ఇలాంటి వాటిని చదివిన తర్వాత ప్రగతి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఈ వార్తను ప్రచురించిన తెలుగు దినపత్రికను ప్రగతి ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో విమర్శించారు. ఇంత నిరాధారమైన కథనాన్ని ఒక పేరున్న మీడియా సంస్థ ధృవీకరించకుండా ఎలా ప్రచురిస్తుందని సదరు నటీమణి ప్రశ్నించారు. గతంలోను తనపై ఇలాంటి రూమర్లు వచ్చాయి. కానీ ఈసారి ఎవరినీ క్షమించలేదు. వెంటనే అధికారిక వీడియో ద్వారా ఆ పుకార్లను ఖండించారు. ఇవన్నీ నిరాధారమైనవే కాకుండా, బాధాకరమని కూడా పేర్కొన్నారు. ప్రగతికి ఒక కుమారుడు ఉన్నాడు. ఎదిగిన కొడుకుతో కలిసి చెన్నైలో నివసిస్తున్నారని తెలిసింది. ఇంతకీ తెలుగు మీడియా కథనంలో ఏం రాసారు? అంటే.. ప్రగతి– తెలుగు నిర్మాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు. కానీ ఇంతలోనే వారు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని యోచిస్తున్నారు.. అంటూ ఆ కథనంలో రాసారు. కానీ ఈ గాసిప్పులు ప్రగతిని తీవ్రంగా హర్ట్ చేసాయి. అందుకే అధికారికంగా వాటిని ఖండించారు. తన లైఫ్ లోని ఏ విషయాన్ని అయినా బహిరంగంగా సోషల్ మీడియాల్లో షేర్ చేసే ప్రగతి కెరీర్ లో ఎన్నో విలక్షణ పాత్రలతో అలరించారు. అమ్మ, అక్క తరహా పాత్రల్లో ఒదిగిపోయి నటించారు.

## డబ్బు కోసం ఇవి చేయాలని మేం కోరుకోం!



25 ఏళ్ల క్రితం రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన సత్య చిత్రంలో భికు మ్హాత్రే పాత్ర పోషించిన తర్వాత మనోజ్ బాజ్‌పేయి తొలిసారిగా వెలుగులోకి వచ్చాడు. ఆ చిత్రానికి మనోజ్ చాలా ప్రశంసలు అందుకున్నాడు. ఉత్తమ సహాయ నటుడిగా జాతీయ అవార్డ్ సైతం గెలుచుకున్నాడు. ఆ తర్వాత చాలా సినిమాల్లో అత్యుత్తమ నట ప్రదర్శనతో మెప్పించాడు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో 'ది ఫ్యామిలీ మ్యాన్'లో కనిపించిన తర్వాత మనోజ్ భాజ్ పేయి పేరు అంతర్జాతీయంగా మార్మోగింది. ఇన్నాళ్లూ మనోజ్ తన తరంలోని అత్యంత ప్రతిభావంతులైన నటులలో ఒకరిగా కీర్తినందుకున్నాడు. కానీ అతడు ముంబై నగరంలో జీవించడానికి సృజనాత్మక సంతృప్తికి బదులుగా డబ్బు సంపాదించి పెట్టే పాత్రలను రాజీ పడి పోషించవలసి వచ్చిందని యూట్యూబ్ ఛానెల్ 'జానిస్ సిక్వేరా' తో జరిగిన చాట్‌లో తెలిపాడు. ఇటీవలి ఇంటర్వ్యూలో డబ్బు కోసమే ఎప్పుడైనా సినిమాకి సంతకం చేశారా? అని మనోజ్‌ని ప్రశ్నించగా, అతడు 'అవును' అని ఎటువంటి సంకోచం లేకుండా ఒప్పుకున్నాడు. అవకాశాలు లేని సమయంలో ఒక నటుడు మనుగడ కోసం ఇలాంటి ఆఫర్‌లను తీసుకున్నందుకు చింతించాల్సిన అవసరం లేదని అతడు అన్నాడు. బతుకు తెరువు కోసం.. వంటగదిని నడపడానికి ఏదైనా చేస్తే ఆర్టిస్టు చింతించకూడదు అని అన్నాడు. దీనిని కొన్ని అడుగులు వెనక్కి వేసినట్లు చూడవచ్చని మనోజ్ పేర్కొన్నాడు. అయితే వారు మంచి భవిష్యత్తు వైపు దూసుకుపోవడానికి సిద్ధంగా ఉన్నందున దీనిని పట్టించుకోకూడదని అన్నాడు. ముందుకు దూకడం కోసం కొన్ని అడుగులు వెనక్కి వేస్తున్నట్లు భావించి సినిమా చేయాలి. ఇది నా వరకూ ఆనందించే విషయం కాదు కానీ ఈ నగరంలో జీవించడానికి నాకు డబ్బు అవసరం. నేను ఎప్పుడూ దీని గురించి చింతించలేదు. ఇప్పటికీ ఆ చిత్రాలను చాలా గర్వంగా చేస్తున్నాను.. అని అన్నారు. యూట్యూబ్ ఛానెల్ చాట్‌లో మాట్లాడుతూ.. బ్యాడ్ డేస్ ని చూసిన తర్వాత అవమానాలు భరించిన తర్వాత కూడా డబ్బు కోసం సినిమాలు చేయడం మానేయండి! అని అతని భార్య షబానా రజా తనతో అన్నారని కూడా మనోజ్ తెలిపారు. చెడ్డ చిత్రాలు చేసాక నా భార్య నాకు ఫోన్ చేసి ఈ సినిమా ఎలా నచ్చిందని అడిగేది. డబ్బు కోసం సినిమాలు చేయడం మానేయండి. డబ్బు కోసం ఇవి చేయాలని మేం కోరుకోం. చాలా ఇబ్బందికరంగా ఉంది.. నేను అవమానంగా భావించాను.. థియేటర్‌లో అవమానపడ్డాను. ఇలాంటివి ఎప్పుడూ చేయవద్దు దయచేసి! మీరు కథలు పాత్రలలో మంచివారిగా కనిపించండి.. దయచేసి వాటిని ఎంచుకోండి.. ఇలాంటి చెత్త సినిమాలు కాదు.. మీరు మరేమీ నిరూపించాల్సిన అవసరం లేదు" అని భార్య కోరినట్టు తెలిపారు. మనోజ్ బాజ్‌పేయ్ చివరిసారిగా %జుజు%5 చిత్రం 'సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై'లో కనిపించారు.

## "గేమ్ చేంజర్" పై ఇంట్రెస్టింగ్ న్యూస్




దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా "గేమ్ చేంజర్" సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, ఈ సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ గాసిప్ వినిపిస్తోంది. ఈ సినిమా ఇంటర్వెల్ లో రామ్ చరణ్ పవర్ ఫుల్ లుక్ లో కనిపిస్తాడని.. అది ఫ్లాష్ బ్యాక్ కి లీడ్ అని తెలుస్తోంది. సునీల్ పాత్ర పాయింట్ ఆఫ్ వ్యూలో వచ్చే ఈ ట్విస్ట్, గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తోందని.. పైగా ఈ ట్విస్ట్ ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటుందని.. చరణ్ ఓల్డ్ పాత్రలోని సరికొత్త వేరియేషన్స్ ను చూపిస్తోందని తెలుస్తోంది. మొత్తానికి ఈ ఇంటర్వెల్ సీక్వెల్ లో వచ్చే ఓ యాక్షన్ సీక్వెన్స్ కూడా హైలైట్ గా ఉంటుందట. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ భారీ సినిమాలో చరణ్ పాత్ర వెరీ పవర్ ఫుల్ గా ఉండనుంది. నిజానికి సహజంగానే తన సినిమాల్లో హీరోల్ని డిఫరెంట్ గెటప్స్ అండ్ మేకప్స్ తో చూపించే ఆనవాయితీ ఉన్న శంకర్, ఈ సినిమాలో చరణ్ ను కూడా వినూత్నంగా చూపించబోతున్నాడు. ఈ పొలిటికల్ డ్రామాలో శంకర్ ప్రెజెంటేషన్ కోసం అయితే ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా, దిల్ రాజు తమ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తన 50వ సినిమాగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.